నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 26 ఏప్రిల్ 2023

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు

నవ తెలంగాణ మెదక్ టౌన్

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వీవోఏలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పటించుకోకపోవడం బాధాకరమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు టెంట్ వేసి సమ్మె చేస్తున్న వీవోఏలకు చుక్క రాములు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అనేక రూపాలలో ప్రభుత్వ సేవలు ప్రజలకు అందిస్తున్నదంట్లో ఐకేపీ వీవోఏల పాత్ర చాలా కీలకంగా ఉందన్నారు. ప్రభుత్వం వీవోఏల సమస్యలు పరిష్కారం చేస్తానని చెప్పి నేటి వరకూ పట్టించుకోకపోవడం సరికాదన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీవోఏలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. యూనిఫామ్స్ అందించాలన్నారు. అభయహస్తం చెల్లించాలని కోరారు. ఆన్‌లైన్ చేయాలనే నిబంధనలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీవోఏల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం ఆలోచించి తీర్చాలని, లేదంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శిలు ఏ. మహేందర్ రెడ్డి, బస్వరాజు, ఉపాధ్యక్షులు ఎ. మల్లేశం, కదారి నాగరాజు, వీవోఏలు పాల్గొన్నారు.



వ(క)డగండ్లు



- అకాల వర్షాలతో పంట నష్టం
- మొదటి దశలో పంట నష్టం అంచనా
- పరిహారం విడుదలకు సిద్ధం
- విడవని వర్షాలతో రైతు కుదేలు
- సంగారెడ్డిలో మొదట్లో కురిసిన వర్షాలకు 4,047 ఎకాల్లో 33 శాతంపైగా పంట నష్టం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అకాల వర్షాల వల్ల ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా యాసంగి పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికే మార్చి చివర, ఏప్రిల్ మొదటి వారంలో కురిసిన అకాల వర్షాల వల్ల వాటిల్లిన పంట నష్టాన్ని ఇప్పటికే అధికారులు అంచనా కట్టారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కూడా మంజూరైంది. ప్రస్తుతం నాలుగైదు రోజులుగా సిద్దిపేట జిల్లాలోని ఎక్కువ మండలాల్లో వడగండ్ల వర్షాలు కురుస్తుండడంతో పంటలకు భారీ నష్టం వాటిల్లుతుంది. మూడు జిల్లాల్లోనూ వర్షాలు పడుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కోత దశలో ఉన్న పంటలే కాకుండా కళ్లాల్లో పోసిన ధాన్యం రాసులు కొట్టుకుపోవడం, తడిసి రంగు మారడం వల్ల నష్టం ఏర్పడుతుంది.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, హుస్నాబాద్, సిద్దిపేట, కొండపాక వంటి మండలాలతో పాటు మెదక్ లో భారీ వర్షం కురిసింది. మరో నాలుగైదు మండదలాల్లో పెద్ద పెద్ద రాళ్ల వాన పడింది. సంగారెడ్డి జిల్లాలో కోహీర్, సంగారెడ్డి, కంది, హత్నూర, సదాశివపేట, కొండాపూర్, మునిపల్లి, వట్‌పల్లి వంటి మండలాల్లో వడగండ్ల వానలు పడుతున్నాయి. బంది సైజు వడగండ్లు పడుతుండడంతో పంటలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. ఈదురు గాలులతో వరి, జొన్న, మొక్కజొన్న పంటలు నేలవాలిపోతున్నాయి. వర్షాల వల్ల పంటలు దెబ్బతినడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు.

తడిసి ముద్దవుతున్న ధాన్యం రాసులు

యాసంగి సీజన్ వరికోతలు షురూ అయ్యాయి. ముందస్తుగా నాట్లు వేసిన పైర్లు కోస్తున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసుకుంటున్నారు. రోజువారిగా భారీ వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం రాసులు తడిసిపోతున్నాయి. భారీ వరద నీరులో ధాన్యం కొట్టుకుపోతుంది. బాగా తడవడం వల్ల రంగు మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ఆరుబయటే నిర్వహిస్తున్నారు. రైతులకు తార్పాలిన్లు సరిపడ ఇవ్వకపోవడం వల్ల ధాన్యం రాసులపై ఏలాంటి కప్పు కప్పలేని పరిస్థితి ఉంది. ఇప్పటికే పత్తికి ధరలేక ఇళ్లల్లో నిల్వ చేసుకున్న రైతులు ధాన్యాన్ని కూడా ఇళ్లల్లో భద్రపర్చుకునే పరిస్థితి లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరుబయటే పోసుకుంటున్నారు. రోజువారిగా కురిసే వర్షాల వల్ల పట్టాలు కప్పలేక ఆరబోయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడక్కడ మాత్రమే కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేలు ఇతర వీఐపీల కోసం కేంద్రాల్ని ప్రారంభించకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు. వెంటనే కొనుగోళ్లు మొదలు పెట్టాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

వడగండ్ల వానలతో రైతులు కన్నీళ్ల పాలవుతుండ్రు. అకాల వర్షాలకు యాసంగిలో చేతికొచ్చే పంటలు దెబ్బ తింటున్నాయి. ఆరుగాలం కష్టమంతా నేలపాలవ్వడంతో అన్నదాతలు అల్లాడిపోతున్నారు. వడగండ్ల వానతో వరి, జొన్న, మొక్కజొన్న, ఉల్లిగడ్డ, టమాటా, మామిడి వంటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో 15 మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వారం రోజులుగా సిద్దిపేట, మెదక్‌తో పాటు సంగారెడ్డిలో కూడా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే కొంత భాగం పంట నష్టాన్ని అంచనా కట్టిన అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ప్రస్తుతం జరుగుతున్న నష్టాన్ని కూడా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాలో 4047.28 ఎకరాల్లో పంట నష్టం

మార్చి చివర్లో కురిసిన వర్షాలకు సంగారెడ్డి జిల్లాలో భారీ పంట నష్టం వాటిల్లింది. జిల్లాలో 15 మండలాల్లోని 258 గ్రామాల్లో వివిద రకాల పంటలకు నష్టమేర్పడింది. ఇందులో వరి, జొన్న, మొక్కజొన్న, ఉల్లిగడ్డ, టమాటా, మామిడి వంటి పంటలు దెబ్బతిన్నాయని అధికారులు అంచనా వేశారు. అకాల వర్షాల వల్ల 33 శాతానికి పైగా నష్టమేర్పడిన పంటల్ని గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా 4047.28 ఎకరాల్లో 33 శాతానికిపైగా నష్టం ఏర్పడిందని గుర్తించారు. ఎకరాలకు రూ.10 వేల చొప్పున పంట నష్ట పరిహారం ఇస్తామని సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లా పర్యటనలో ప్రకటించారు. ఆ మేరకు జిల్లాకు రూ.4 కోట్లా 4 లక్షలా 77 వేల నష్టపరిహారం మంజూరైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే నష్టపరిహారం రైతులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు 3093 మంది వివరాలు సేకరించారు. నాగుల్‌గిద్దె, మనురు, కంగ్టి, కల్హేర్, కంది, ఆందోల్, సదాశివపేట, వట్‌పల్లి, మునిపల్లి, రాయికోడ్, న్యాల్‌కల్, ఝరాసంఘం, కోహీర్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లో పంట నష్టమేర్పడింది.

మండలం	పంటనష్టం (ఎకరాల్లో..)	పరిహారం (లక్షల్లో..)
నాగిల్‌గిద్ద	12.10	రూ.1.22
కంగ్టి	341.18	రూ.34.14
మనురు	26.38	రూ.2.69
కల్హేర్	5.0	రూ.0.50
కంది	8.06	రూ.0.81
ఆందోల్	20.38	రూ.2.09
సదాశివపేట	189.01	రూ.18.90
మునిపల్లి	95.23	రూ.9.55
వట్‌పల్లి	2.15	రూ.0.23
రాయికోడ్	370.25	రూ.37.06
ఝరాసంగం	451.16	రూ.45.12
న్యాల్‌కల్	206.06	రూ.20.61
కోహీర్	1794.16	రూ.179.44
జహీరాబాద్	374.24	రూ.87.46
మొత్తం	4047.28	రూ.4.04 కోట్లు

పంట నష్టాన్ని పరిశీలించాలి



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు దెబ్బతింటున్న పంటలను కూడా పరిశీలించాలి. 33 శాతానికిపైగా నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం ఇచ్చేలా నివేదికలు పంపాలి. మొదట్లో కురిసిన వర్షాలుకు గుర్తించిన పంట నష్టానికి మంజూరైన నష్టపరిహారం డబ్బుల్ని రైతుల ఖాతాల్లో వెంటనే జమచేయాలి. ధాన్యం కేంద్రాల్ని ప్రారంభించి కొనుగోళ్లను వేగం చేయాలి. తార్పాలిన్లు, పట్టాలను సరిపడ రైతులకు అందజేయాలి.

– కే.రాజయ్య, రైతు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మూడోసారి కూడా వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ నుండే పో టీ చేసి ముఖ్యమంత్రి కావాలని కార్యకర్త లు, నాయకులు మంగళవారం నియోజక వర్గస్థాయి ప్రతినిధుల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సిద్దిపేట జిల్లా ఇన్చార్జి వెంకటేశ్వర్లు, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూమి రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నేతృతంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 75 వేల ఓట్లు ఉండగా ఇతర పార్టీలకు డిపాజిట్ కూడా రాకుంట చేయాలని, దీనికి కార్యకర్తలంతా ఏక వాక్యంతో తీర్మానించాలని చెప్పడంతో చప్ప ట్లతో ఆమోదం మారుమోగింది. సభ ప్రారంభమైన కొద్దిసేపటి కి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు గజ్వేల్ సభకు హాజరు కావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుండి పోటీ చేయాలని కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో మంత్రి హరీష్‌శ్‌రావు స్పంది స్తూ ఈ విషయాన్ని సీఎం చెవిలో వేస్తానని చెప్పారు. ప్రతి గ్రామం, మండల పరిషత్, జెడ్పీటీసీలు తీర్మానాలు చేసి పంపిస్తామని చెప్పారు. మూడోసారి కూడా ముఖ్యమంత్రి గజ్వేల్ నుండి పోటీ చేయాలని కోరుకుంటున్నట్లు వారు చెప్పారు. అనంతరం మరో 14 తీర్మానాలకు ప్రతినిధుల సభ ఆమోదించింది. గజ్వేల్ పట్టణంలో ఉన్న మహతి ఆడిటోరియం గులాబీ మయంగా మారింది. గజ్వేల్ మండలం బూరుగుపల్లి సర్పంచ్ వండేరు విజయవర్ధన్ రెడ్డి కటౌట్లు పలువురిని ఆకర్షించాయి. ప్రజా ప్రతినిధులు అంతా గులాబీ కటౌట్లతో గజ్వేల్ పట్టడానికి గులాబీ మయంగా తీర్చిదిద్దారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం మోకాలడ్డు

- గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని రాజ్యమేలుతున్న కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ- గజ్వేల్

కేంద్ర ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని రాష్ట్రాలపై పెత్తనం చలాయిస్తుందని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభను గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడంతో గవర్నర్ చట్టాలను అణచివేస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టులో కేసు ముందుకు వస్తుందని తెలుసుకున్న గవర్నర్ ఫైళ్లను తిరిగి పంపించడం న్యాయమా? అని ప్రశ్నించారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసే ఫారెస్ట్ యూనివర్సిటీ బిల్లు సైతం గవర్నర్ వద్ద ఉందని సుప్రీంకోర్టు చర్చకు వస్తుందని భావించిన ఆమె ఆమోదించకుండా ప్రభుత్వానికి పంపారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, గవర్నర్ మూలంగా గజ్వేల్‌కు అన్యాయం జరిగిందన్నారు. యూనివర్సిటీ వస్తే ఇక్కడ విద్యార్థులు పరిశోధన చేసే అవకాశం ఉండేదని, గవర్నర్ విద్యార్థుల నోట్లో మట్టి కొట్టారని ఆవేదన చెందారు. యూనివర్సిటీలో ప్రొఫెసర నియామకానికి సంబంధించిన ఫైల్స్ ఆమోదించకపోవడంతో ఉద్యోగాలను నియమించలేకపోయామన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా గవర్నర్ పెత్తనం కొనసాగుతోందన్నారు. హార్టికల్చర్ యూనివర్సిటీలో సైతం ప్రొఫెసర్ రాకుండా గవర్నర్ కారణమయ్యారని తెలిపారు. ఏడు నెలల తర్వాత గవర్నర్ వద్ద ఉన్న బిల్లులను ఆమోదించకుండా తిరిగి పంపి తన వద్ద ఎలాంటి ఫైల్ పెండింగ్లో లేదని చెప్పడం సమంజసం కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి గవర్నర్ మోకాలడ్డు వేస్తున్నారని మండిపడ్డారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త ప్రధాన చౌరస్తాల్లో తమ తమ గ్రామాల్లో చర్చ తీసుకురావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చేస్తున్న ప్రగతిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మంచి చెప్పకపోతే చెడు రాజ్యమేలుతుందన్నారు. దాన్ని అణచివేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం ప్రతి ఇంటికి చేరిందని చెప్పారు. రింగ్‌రోడ్డు, సికింద్రాబాద్ మనోరాబాద్ గజ్వేల్ సిద్దిపేట వరకు రైల్వే లైన్, మహతి ఆడిటోరియం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, తదితర అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారన్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత గౌడ్, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, సిద్దిపేట జిల్లా పార్టీ ఇంచార్జి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, గ్రంథాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, రాష్ట్ర ఎంపీటీసీల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, గజ్వేల్ ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, కరుణాకర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నియోజవర్గానికి చెందిన ఎంపీపీ, జడ్పీటీసీలు ,సర్పంచులు, పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని నియోజకవర్గ కేంద్రం గజ్వేల్ పట్టణంలో గులాబీ మయంగా చేశారు.



నష్టపోయిన వరి పంటలను పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్



వడగళ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. నారాయణరావుపేట మండల కేంద్రం, సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవాపూర్ వివిధ గ్రామాలలో వడగండ్ల వానతో దెబ్బతిన్న వరి పంటలను క్షేత స్థాయిలో కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజులుగా వడగండ్ల వానతో వరి పంట దెబ్బతిన్నదని, యుద్ధ ప్రాతిపదికన నష్టపోయిన వరి పంట వివరాలను సేకరించాలని వ్యవసాయ అధికారులను ఆదేశాలిచ్చారు. వ్యవసాయశాఖ ఏడీఏ, ఏఈఓ, ఇతర అధికారుల ఆధ్వర్యంలో రెండు మండలాల్లో వరిపంట నష్టం వివరాలను సెకరించాలన్నారు. దెబ్బతిన్న వరి పంట వివరాలను విస్తీర్ణం, సర్వే నెంబర్ వారిగా గ్రామ పంచాయతీలలో అతికించాలని తెలిపారు. మామిడి ఇతర పండ్ల తోటల నష్టం, నేలకూలిన విద్యుత్ లైన్ వివరాలను సేకరించాలని ఆదేశించారు. నష్టపోయిన కౌలు రైతులకు సంబంధించి ప్రభుత్వం తప్పనిసరిగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. రైతువారిగా ధరణి పోర్టల్ ఉన్న నంబర్ ఆధారంగా ఉన్నతాధికారులకు పంట నష్ట వివరాలను అందించాలన్నారు. రెండు మూడు రోజుల్లో వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బ తిన్న వరి పంట వివరాలలో యుద్ధ ప్రాతిపదికన సర్వే చేయాలన్నారు. ప్రభుత్వం అందరికీ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపీపీ శ్రీదేవి, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బలమైన భూ పోరాటాలే సునీత్ చోప్రాకు నిజమైన నివాళి

వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్

నవతెలంగాణ-సంగారెడ్డి



అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నేత సునీత్ చోప్రా అని.. బలమైన భూ పోరాటాలు– కూలీ పోరాటాలను నిర్వహించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట ఉపాధ్యక్షులు బి. ప్రసాద్ అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్య కారణంతో మరణించిన అఖిలభారత నాయకులు సునీత్ చోప్రా చిత్రపటానికి పులమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ.. ఉన్నత వర్గంలో పుట్టి, ఉన్నతమైన సదువులు చదివి కూడా అట్టడుగు వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం నిర్వహించిన నేత సునీత చోప్రా అని కొనియాడారు. ఆయన లేని లోటు ఉద్యమానికి తీర్చలేనిదన్నారు. కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా ఇస్తున్నదన్నారు. పేదలకు మాత్రం 60 గజాల ఇంటి జాగా ఇవ్వడానికి మాత్రం చేతులు రావడంలేదని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లు కట్టి పేదలకు ఇస్తామని చెప్పిన బీజేపీ.. 8 ఏండ్ల పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా పార్లమెంటు ఆమోదించిన అటవీ హక్కుల చట్టం, గ్రామీణ ఉపాధి హామీ చట్టాలను అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం తొక్కి పట్టిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు, నిరుద్యోగం పెద్ద ఎత్తున పెరుగుతుందని వీటిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. పెరిగిన ధరలకను గుణంగా గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల కనీస వేతనాల జీవోలను సవరించి వేతనాలను పెంచడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు.గ్రామీణ ఉపాధి హామీ నిధులను గత సంవత్సరం కేటాయించిన లక్ష కోట్ల నుండి 60 వేలకోట్లకు బడ్జెట్ కుదించిందని.. ఆధార్ కార్డు, జాబ్ కార్డు బ్యాంక్ ఎకౌంటు ఆన్లైన్ అనుసంధానం పేరుతో కోట్లాదిమంది పేదల పనిని తగ్గించి వేసిందన్నారు. తక్షణం ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల కనుగుణంగా రోజు కూలి 600 రూపాయలకు ఉపాధి పనిని 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రామచందర్, ఎం. నర్సిములు, జిల్లా కమిటీ సభ్యులు ఏసోబు, కుమార్,అర్జున్, రాజు, చంద్రన్న, రమేష్, సుజాత, నర్సింహులు, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్




నవతెలంగాణ జహీరాబాద్

మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టే మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపా ధ్యక్షులు మల్లికార్జున్ నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం శ్రామిక్ భవన్‌లో ఏర్పాటు చేసిన సీఐటీయూ జహీరాబాద్ ఏరియా కార్యకర్తల విస్తృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో పోరాటాలు, ఎంతో మంది త్యాగాల ఫలితంగా పనిగంటల తగ్గింపు, చట్టాలు, హక్కులు సాధించుకున్న దినం మే డే అన్నారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు మేడే వారోత్సవా లను జహీరాబాద్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించాలన్నారు. కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్, మహేంద్రా అండ్ మహీంద్రా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి,వివిధ పరిశ్రమలు, రంగాల కార్యకర్తలు, నాయకులు నాగమణి నందమ్మ మయ్య మంజుల మొగులయ్య యశోదమ్మ ఎలీషా తదితరులు ఉన్నారు.

కార్మిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్



నవతెలంగాణ-బెజ్జంకి

కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి, వారి హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ అన్నారు. మంగళవారం సీఐటీయూ జీపుజాత మండల కేంద్రానికి చేరుకోగా సీఐటీయూ కార్మికులు ఘన స్వాగతం పలికారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని ఏప్రిల్ 29న హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఆఫీస్ కార్యలయం వద్ద తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హమాలీ యూనియన్ అధ్యక్షుడు మామిడాల కనుకయ్య,సీపీఐ(ఎం)మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, నాయకులు బొమ్మిడి సాయి కృష్ణ, లింగం, చంద్రయ్య, సత్తయ్య, తిరుపతి, ఎల్లయ్య, మొగిలి, శీను,హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ పదో తరగతి విద్యార్థులకు

సప్లిమెంటరీ పరీక్షలు రాయడానికి అవకాశమివ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



జహీరాబాద్‌లోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ నిర్లక్ష్యంతో పదో తరగతి పరీక్షలు రాయలేకపోయిన ఎనిమిది మంది విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీఈఓ ఆఫీస్ ఎదురుగా ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇన్చార్జి డిఈఓ విజయకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్‌లు మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలోని ఆక్స్‌పర్డ్ స్కూల్‌కు అనుమతులు లేకున్నా.. ఎనిమిది మంది పదో తరగతి విద్యార్థులకు అడ్మిషన్ తీసుకొని కొనసాగించిందన్నారు. అయితే స్కూల్‌కు అనుమతులు లేకపోవడంతో వారికి హాల్ టికెట్‌లు రాలేదని.. దీంతో ఆ ఎనిమది విద్యార్థులు పరీక్షలు రాయలేకపోయారన్నారు. ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌ను నిలదీయగా.. స్పెషల్ ఎగ్జామ్స్ రాయిస్తానంటూ హామీ ఇచ్చాడన్నారు. కానీ ఎగ్జామ్ రోజు పరీక్ష ప్యాడ్లు తీసుకొని విద్యార్థులు స్కూల్‌కు వెళ్లగా ప్రిన్సిపాల్ చేతులెత్తేశారన్నారు. దీంతో విద్యార్థుల జీవితం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కాబట్టి సదరు యాజమన్యంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు.. ఆ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు రాసుకునే అవకాశం కల్పించాలన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడితే చూస్తూ ఊరుకోమన్నారు. అధికారులు విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ప్రాసెస్ త్వరగా పూర్తి చేయాలన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. దీంతో అధికారులతో మాట్లాడి విద్యార్థులు నష్టపోకుండా ఖచ్చితంగా సప్లిమెంటరీ పరీక్షలు రాసే విధంగా చూస్తామని డీఈఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజేష్ విద్యార్థులు రాహుల్, ఇస్మాయిల్, ఇర్ఫాన్,సానియా, ఫాతిమా, దీన, పేరెంట్స్ ఉన్నారు.

న్యాయ సేవా కేంద్రాల ద్వారానే రైతులకు న్యాయం

- రైతుల కోసమే అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు
- రైతు రక్షణ కోసం ప్రత్యేక చట్టాలపై అవగాహన
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి శారద

నవతెలంగాణ- కొల్చారం



'అన్నం పెట్టే రైతన్న నేడు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ నష్టాలకు గురుతున్నాడు. రైతుల రక్షణ కోసం కొన్ని ప్రత్యేక చట్టాలున్నాయి. వాటిపట్ల రైతులకు అవగాహన కల్పిస్తూ, సమస్యలకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను ప్రారంభిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి శారద అన్నారు. మంగళవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లిలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం, న్యాయ విజ్ఞాన సదస్సును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికీ ప్రజలలో పోలీసులు, కోర్టులంటే భయమని, కోర్టు గుమ్మం ఎక్కితే ఏదో తప్పు చేసినట్లు, పరువు నష్టం కింద భావిస్తూ ముందుకు రావడం లేదని అన్నారు. న్యాయం కోసం కోర్టుకు వచ్చే వారు తక్కువవుతున్నారని, వారికి న్యాయం జరగడం లేదని తెలిపారు. అందుకోసం న్యాయ సేవాధికార సంస్థలు స్థాపించి, ఉచితంగా న్యాయ సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సంస్థ ద్వారా న్యాయ సేవలు పొందలేకపోతున్న వివిధ రంగాల గురించి అలోచించి దేశంలోనే మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ క్లినిక్ ప్రతి రోజు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తుందని తెలిపారు. రైతుల సమస్యలను సావదానంగా విని ఏ శాఖల అధికారుల ద్వారా సమస్య పరిష్కారమవుతుందో తెలుసుకొని ఆ అధికారుల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. రైతుల సమస్యలు ప్రత్యేకమైనవని, భూమి దగ్గర నుంచి భూ సరిహద్దులు, పంట రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా వంటి అనేక రకాలైన సమస్యలు వివిధ శాఖలతో ముడిపడి ఉంటాయన్నారు. రైతులు ఏ సమస్య వచ్చినా క్లినిక్‌లో ఉండే న్యాయవాదులను సంప్రదించి న్యాయ సలహాలు పొంది పరిష్కార మార్గాలతో ప్రశాంత జీవితం పొందాలని సూచించారు. విద్యార్థులకు చట్టాలు, న్యాయంపై అవగాహన కలిగించడానికి జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా పాఠశాల కళాశాలలో లీగల్ లిటరసీ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయశాఖ పరంగా అగ్రీ లీగల్ క్లినిక్‌లకు అన్ని విధాలా సహకారమందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ సభ్యులు కరుణాకర్, వ్యవసాయ శాఖ ఏడి రాజ్ నారాయణ్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, వ్యవసాయాధికారి స్వేతకుమారి, కొల్చారం తహశీల్దార్ చంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లిన మత్సకారుడు నీటమునిగి మృతి

నవతెలంగాణ- కొల్చారం



చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశత్తు నీట మునిగి మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ శివారు ఏడుపాయల సమీపంలోని కురువ గడ్డ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కాదూరి లక్ష్మయ్య (54) వృత్తి రీత్యా రోజు మాదిరిగా వలలు తీసుకుని చేపల వేటకు వెళ్ళగా ఏడుపాయల కురవగడ్డ ప్రాంతంలోని మంజీరాలో చేపలకు వలలు వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు వల కాళ్లకు చుట్టుకుని నీట మునిగి చనిపోయినట్లు తెలిపారు. భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జీవనాదరంగానే చేపలు పట్టుకుంటూ కుటుంబాన్ని పోషించిన లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ చలం ఝాన్సీ లక్ష్మి యాదగిరి కోరారు.

మార్కెట్ సందర్శించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మార్కెట్ యార్డును మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. మార్కెట్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు కాస్త ఓపికతో ధాన్యం పై కవర్లు కప్పిపెట్టి, వరద నీటిలో కొట్టుకొని పోకుండా, తడవకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. మ్యాచర్ వచ్చేంతవరకు ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని తెలిపారు. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే స్థానిక తహసిల్దార్ ను లేదా టోల్ ఫ్రీ నెంబర్ కు కానీ ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజనీ తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.




నవతెలంగాణ 2
సంగారెడ్డి
బుధవారం 26 ఏప్రిల్ 2023

కుంభమేళాలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



నవతెలంగాణ-నారాయణఖేడ్

న్యాల్కల్ మండలంలోని రాఘవాపూర్ సరస్వతి విద్యాపీఠం గరుడ గంగా పుష్కరాల వేడుకలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి, సతీమణి జయశ్రీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గంగా స్నానం చేస్తే అనేక రుగ్మతలు రూపుమాసిపోయి.. ప్రశాంతత లభిస్తుందని తాత్వికం చెబుతోంద న్నారు. కాశీనాథ్ బాబా ఇంతటి మహోత్సవ కార్యక్ర మం నిర్వహిం చడం అభినందనీయమని.. ఇటువంటి కార్యక్ర మాలకు ప్రభుత్వం తరపున సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. అనంతరం ఎడ్లబండెక్కి గంగవరపు ప్రయాణించి.. తదుపరి సతిసమేతంగా సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్య క్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్,జిల్లా కలెక్టర్ శరత్,మనూర్త ఎంపీడీఓ షాజీలోద్దీన్, ప్రజా ప్రతినిధులు, నాయకులు,పీఠాధిపతులు, స్వామీజీలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఓటరు జాబితాను సరిచూసుకోండి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలానికి సంబంధించి నూతన ఓటర్ల చేర్పులు, తొలగింపుల విషయమై ఓటరు జాబితాలో ఉన్న వాటిని వివిధ రాజకీయ పార్టీల వారు పరిశీలించి.. ఏమైనా తప్పులు దొర్లితే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డీఓ రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని పొలిటికల్ పార్టీ మీటిం గ్ నిర్వహించి.. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు మరియు ఇతర అంశాలను చర్చించినట్లు తెలిపారు. ఈ విషయమై వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఓటర్ లిస్టులను అందజేశామన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ తహసీల్దార్ స్వామి, రెవెన్యూ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రియాంక మృతి బాధాకరం : ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం అల్లిపూర్‌కి చెందిన ప్రేమ కుమార్ కుమార్తె ప్రియాంక మృతి బాధాకరమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మంగళవారం అల్లిపూర్ గ్రామంలోని ప్రేమ్ కుమార్ ఇంటికి వెళ్లి ప్రియాంక మృతదేహానికి నివాళులు అర్పించారు. గత కొన్ని రోజులుగా (బ్లడ్ క్యాన్సర్) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ప్రియాంక.. సోమవారం రాత్రి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే.. వారి కుటుంబాన్ని పరామర్శించి.. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని గుంతమర్పల్లి గ్రామానికి చెందిన మటూర్ సుధాకర్‌రెడ్డికి రూ.1.50 లక్ష సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కేతకీ సంగమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్, రవీందర్ రెడ్డి, ప్రవీణ్, భరత్, తరుణ్‌లు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మేడేను కార్మికులందరూ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. కాజిపల్లి సీఐటీయూ యూనియన్ల ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి రాజయ్య హాజరై మాట్లాడారు. మేడే వేడుకల్లో కార్మికులు, ప్రజలందరూ అధిక సంఖ్య లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో వారం రోజులు పాటు రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వారోత్సవంలో కూడా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు, మధుసూదన్ రెడ్డి, నర్సింగరావు, నరేష్, కృష్ణ, భాస్కరు, వీరేశం, కిష్టయ్య, సాయిలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలకు తరలిన గులాబి శ్రేణులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షత వహించి మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల, కార్యకర్తల సమావేశానికి బొల్లారం మున్సిపాలీటీ నుంచి మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, బొల్లారం మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలతో ర్యాలీగా గులాబి శ్రేణులు బయలుదేరి వెళ్లారు. వారిలో వార్డ్ కౌన్సిలర్లు వి. వేణు పాల్‌రెడ్డి, బి. శైలజ పుండరీకం,బీరప్ప యాదవ్,ఎం సతీష్ ముదిరాజ్,కె. ప్రభు నాయక్,నాయకులు బాచుపల్లిజైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రత్నం,. వెంకట్ రెడ్డి, జనార్దన్ రావు,శ్రీనివాస్ రెడ్డి, జైపాలరెడ్డి, సంతోష్ రెడ్డి, యాదయ్య, శ్రీను, జాన్ ,కృష్ణ ,బాబు రావు కార్యకర్తలు ఉన్నారు.

తలారి కృష్ణ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయ లుగా సేవలందిస్తూ.. ఇటీవలే మృతి చెందిన తలారి కృష్ణ కుటుంబానికి సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత ఈ.సాల్మన్ రెడ్డి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా తలారి కృష్ణ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్థిక సాయంతో పాటు మృతుని భార్యకు పాఠశాలలో ఉద్యోగం చేయడానికి అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మంజీరా పుష్కరాలకు తరలివచ్చిన జనం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో ఉత్సవ పుణ్యక్షేత్రమైన పంచవటి పవిత్రమైన మంజీరా నది తీరంలో గరుడ గంగ కుంభమేళకు మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుంభమేళ ఉత్సవాలు సకల మత స్థాపికుడు పీఠాధిపతి కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో రెండో రోజు మహాత్ముల ప్రవచనాలు, సంస్కృతి కార్యక్రమాలు, పూర్ణావతి, పూజలు జరిగాయి. ఈ కుంభమేళలో వివిధ రాష్ట్రాల నాగ సాధువులు, సంతులు, పట్టణాల గ్రామాల భక్తులు వచ్చి మంజీరా నదిలో గంగమ్మ తల్లికి పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. తహసిల్దార్ ఆంటోనీ, ఎంపీడీవో వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లు చేశారు. పుష్కరాల వద్ద ఎప్పటిక ప్పుడు జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్, వివిధ స్టేషన్ల ఎస్సైలు సిబ్బందితో పటిష్ట భద్రతా చర్యలు తీసుకుంటున్నారు.

వరద నీటిలో కొట్టుకుపోయిన వడ్లు



నవతెలంగాణ-జోగిపేట

జోగుపేట పట్టణంలో మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా వర్షం కురవడంతో మార్కెట్ యార్డ్ దగ్గర ఆరబెట్టిన రైతుల ధాన్యం కొంతమేర వరదలో కొట్టుకపోవడంతో పాటు.. చాలా వరకు తడిసి ముద్దయింది. అందోల్ మండల పరిధిలోని అందోల్, జోగిపేట, అన్నా సాగర్ తదితర గ్రామాలకు చెందిన రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు జోగిపేట మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు కాకపోవడంతో తేమశాతం వచ్చేందుకు రైతుల ధాన్యం యార్డు ఆవరణలో ఆరబెట్టుకున్నారు. అయితే ఒక్కసారిగా వర్షం రావడంతో ఆరబెట్టిన ధాన్యం కొంతమేర కొట్టుకుపోయింది. అప్రమత్తమైన కొందరు రైతులు ధాన్యంపై కవర్లు కప్పారు. కొంత మంది ధాన్యం తడిసిపోయింది.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న కంటి వెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ పత్రి అపర్ణ శ్రీకాంత్ సూచించారు. వట్‌పల్లి మండలంలోని పాలడుగు గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలను చేసుకోవాలన్నారు. ఈ శిబిరాలో ఉచితంగా పరీక్షలు చేయడమే కాకుండా.. అవసరమైన వారిక కండ్లద్దాలను కూడా ఉచితంగా అందజేస్తారన్నారు. కాబట్టి గ్రామస్తులు కంటి వెలుగు సిబ్బందికి సహకరించి పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్, సర్పంచ్ విజయకుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నర్సింలు, కార్యదర్శి బుచ్చయ్య, కంటి వెలుగు సిబ్బంది, వైద్యురాలు శ్రీమయ్, ప్రమీలరాణి, జ్యోతి, స్వర్ణలత, రేణుక, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

డీడీఎస్ ఉత్పత్తులు ఎగుమతి



- విత్తన సంరక్షకురాలిగా అంజమ్మ
- 37 ఏళ్లుగా 80 రకాల విత్తనాల నిల్వ
- విత్తనాల మార్పిడి విధానంలో 26 దేశాలకు ఎగుమతులు
- విత్తన బ్యాంకుగా డీడీఎస్ ప్రసిద్ధి
- నేడు ప్రపంచ విత్తనాల దినోత్సవం

నవతెలంగాణ-జహీరాబాద్

పర్యావరణ పరిరక్షణతో పాటు మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడే చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్న డీడీఎస్ సంస్థ జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రత్యేక స్థానం కైవసం చేసుకుంది. డీడీఎస్ సంస్థ మహిళా సంఘాలను ఏర్పాటు చేసింది. డీడీఎస్‌లో 7 వేల మంది సభ్యులున్నారు. దాదాపు 50 గ్రామాలలో మహిళా రైతులు పంటలను సాగు చేస్తూ విత్తనాలను నిల్వ చేస్తున్నారు. విత్తన మార్పిడి విధానంతో దాదాపు 26 దేశాలకు డీడీఎస్ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారు. చిరుధాన్యాలను సాగు చేయడంతో పాటు విత్తనాల నిల్వ, భూముల పరిరక్షణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. డీడీఎస్ సంస్థలో సభ్యురాలు న్యాల్‌కల్ మండలం గంగ్వార్ గ్రామానికి చెందిన గంగ్వార్ అంజమ్మ 37 ఏళ్లుగా విత్తనాలను నిల్వ చేస్తూ ప్రాముఖ్యతను చాటుకున్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా మనిషి బతకానికి కావాల్సిన విత్తనాలను నిల్వ చేస్తూ జాతీయ అవార్డు సైతం పొందారు. అంజమ్మ తన 4 ఎకరాలలో ప్రతి ఏటా 30 రకాల చిరుధాన్యాల పంటలను సాగు చేస్తున్నారు.

80 రకాల విత్తనాల నిల్వ..

నిరుపేద కుటుంబానికి చెందిన అంజమ్మ భర్తతో కలిసి తనకు పొలంలో కేవలం చిరుధాన్యాలను మాత్రమే సాగు చేస్తారు. చిరుధాన్యాలతో తయారు చేసిన భోజనం ఇంట్లో వండుకుంటారు. ఎప్పుడైనా పంటలు పండకపోతే తమకు తినడానికి గింజలు ఉండవని గ్రహించిన అంజమ్మ 35 ఏళ్లుగా ప్రతి ఏటా కొంత విత్తనాలను నిల్వ చేస్తున్నారు. ఆమె వద్ద ఇప్పటి వరకు సుమారు 80కి పైగా రకాల విత్తనాలను నిల్వ చేస్తున్నారు. ఎంతో అరుదైన విత్తనాలను సైతం ప్రస్తుతం అంజమ్మ నిల్వ చేస్తున్నారు.

విత్తనాల బ్యాంకుగా ప్రసిద్ధి..

అనేక రకాల విత్తనాలను నిల్వ చేసిన అంజమ్మ ప్రస్తుతం జహీరాబాద్ ప్రాంతంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల రైతులకు విత్తనాల బ్యాంకుగా ప్రసిద్ధి చెందారు. రైతులు అంజమ్మ దగ్గరకు వచ్చి విత్తనాలను తీసుకెళ్లి తిరిగి తమ పంటలు పండిన తర్వాత ఆమెకు అందజేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. విత్తనాలను డబ్బులకు విక్ర యించకుండా కేవలం విత్తనాలకు విత్తనాలు తీసుకుంటున్నారు.



విత్తనాల సంరక్షణకు ప్రత్యేక చర్యలు..

అంజమ్మ నిల్వ చేస్తున్న విత్తనాలకు ఏళ్ల తరబడి ఎలాంటి చీడపురుగులు ఆశించకుండా ఉండేందుకు ప్రాచీన పద్ధతులను పాటిస్తున్నారు. గంపలలో పశువుల పేడ అంటించి.. అందులో విత్తనాలను ఉంచి మీద నుంచి మళ్లీ పశువుల పేడతో మూసివేస్తారు. విత్తనాలకు చీడ పురుగులు ఆశించకుండా ఉండేందుకు.. ఎలాంటి రసాయన ఎరువులను, మందులను వినియోగించడం లేదు. అంజమ్మ తన పొలంలో ఎలాంటి రసాయన మందులు, ఎరువులను వినియోగించడంలేదు. కేవలం సేంద్రియ పద్ధతిలోనే తమ పంటలను సాగు చేస్తున్నారు.



విత్తనాల నిల్వకు కృషి

విత్తనాలను నిల్వ చేసేందుకు ఎం తో కృషి చేస్తున్నా. 35 ఏళ్లుగా నా పొల ంలో పండిన ప్రతి పంటను కొద్ది మేర నిల్వ చేస్తున్నా. ప్రస్తుతం నా వద్ద 80 కిపైగా రకాల విత్తనాల నిల్వలున్నాయి. దీంతో భవిష్యత్తులో విపత్కర సమయంలో ఆహారం లభిం చడానికి అవకాశం ఉంటుంది. డీడీఎస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతీయేటా పాత పంటల జాతర నిర్వహించి గ్రామ గ్రామా న తిరిగి రైతులకు విత్తనాల నిల్వ, సేంద్రియ పద్ధతుల్లో పంటలసాగు, చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్నాం.

– అంజమ్మ, డీడీఎస్ సభ్యురాలు

పారదర్శక ఓటరు జాబితాకు సహకరించాలి

- తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పునః పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో పారదర్శక ఓటరు జాబితాకు పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ శరత్ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి గుర్తింపు పొందిన వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు కావాలన్నారు. జనవరి 5, 2023 నాటికి రూపొందించిన ఓటరు జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించాలని సూచించారు. జిల్లాలోని 5 నియోజకవర్గాలలో ఓటర్ జాబితా నుండి మొత్తం 47,908 మందిని తొలగించడం జరిగిందన్నారు. అందులో 11,206 మంది చనిపోయిన వారు కాగా, 2,986 మంది షిఫ్ట్ అయిన వారిని,33,716 మంది రిపీటెడ్ ఓటర్లుగా గుర్తించి తొలగించడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ సూచనల మేరకు తొలగించిన ఓటర్ల వివరాలను మరోమారు పరిశీలించి ధ్రువీకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అట్టి విషయంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులు బిఎల్ఓ లకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.జిల్లాలో 11,268 మంది ఓటర్ల పుట్టిన తేదీ. 01.01.1900 గా ఉందని, ఆయా ఓటర్లను భౌతికంగా పరిశీలించడంలో బిఎల్‌వోలు, బిఎల్ఓ సూపర్వైజర్లకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటర్ జాబితా నుంచి తప్పిపోకూడదన్నారు. షిఫ్ట్ అయిన వారికి రెండు పోలింగ్ బూత్‌లలో నమోదైన ఓటర్లు కు నోటీసులు ఇచ్చి తొలగించడం జరుగుతుందన్నారు. కొత్త నిబంధనల మేరకు ప్రతి మూడు నెలలకోసారి ఓటర్ జాబితా మాడిఫికేషన్ అవుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వంద శాతం బిఎల్ఓలను నియామకం చేయడం జరిగిందన్నారు.అన్ని రాజకీయ పార్టీలు ప్రతి బూత్ కు బూత్ లెవెల్ ఏజెంట్ ను నియమించుకుని వివరాలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎలక్షన్ విభాగపు సూపరిండెంట్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ విధానాలతోనే ధరల పెరుగుదల

- ప్లీనరీ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ మోడీ సర్కార్ విధానాలతోనే అన్ని వస్తువుల ధర లు నేడు విపరీతంగా పెరిగిపోయాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పిఎస్ఆర్ గార్డెన్ లో మంగళవారం పార్టీ ప్లీనరీ సమావేశాలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి.. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి అమరవీరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించి.. అహర్నిషలు కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించారన్నారు. ఇప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి 60 లక్షల సభ్యత్వాలు ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు, మిషన్ కాకతీయతో చెరువుల ద్వారా వ్యవసాయానికి సాగునీరు, చేపల పెంపకం, కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ లాంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. అయితే దేశంలో అధికారంలో ఉన్న మోడీ విధానాలతో నేడు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. సిలిండర్ ధర రూ.400 నుంచి 1200కు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా ప్లీనరీలో 11 అంశాలపై తీర్మాణాలు చేశారు. మొదటగా వ్యవసాయ రంగంపై సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మైనార్టీ సంక్షేమం ఎం.ఏ.హాకీం, సామాజిక భద్రత గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, మహిళా సంక్షేమం సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మీ, బీసీ సంక్షేమం డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, పల్లెప్రగతి-పట్టణ ప్రగతి కంది జడ్పీటీసీ కొండల్ రెడ్డి, గిరిజన సంక్షేమం మోహన్ నాయక్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరిండం ఆపాలని, దళిత సంక్షేమం బీఆర్ఎస్ సంగారెడ్డి మండల మాజీ అధ్యక్షుడు అశోక్, విద్యా,ఉద్యోగ జలేందర్ రావు, కేంద్రంలో ఉన్న మోడీ బీజేపీ సర్కార్ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పలు తీర్మాణాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ తీర్మాణాలను రాష్ట్ర ప్లీనరీకి పంపించనున్నట్లు చింతా ప్రభాకర్ తెలిపారు. ఈ ప్లీనరీలో సంగారెడ్డి జడ్పీటీసీ సునీతా మనోహర్ గౌడ్, కంది ఎంపీపీ సరళా పుల్లారెడ్డి, సదాశివపేట ఎంపీపీ తొంట యాదమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, కౌన్సిలర్ పులిమామిడి రాజు, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ లత విజయేందర్ రెడ్డి, కౌన్సిలర్ జీ.వీ.వీణ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రషీద్, డాక్టర్ శ్రీహరి, మనోహర్ గౌడ్, లలిత, మల్లాగౌడ్, చిల్వేరి ప్రభాకర్, దిడ్డి విఠల్, ఆత్మకూర్ ఎంపీటీసీ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, నరసింహులు, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెనా ఎగిరిన గులాబీ జెండా



- పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన ప్రతినిధుల మహా సభ
- కార్యకర్తలే పార్టీకి బలం బలగం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

పల్లె పట్నం అని తేడా లేకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీలు, కాలనీలలో గులాబీ పండగ నెలకొందని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో కార్యకర్తల సమక్షంలో శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లాఠీ దెబ్బలకు, నిర్బంధాలకు వెరవకుండా 14 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని నేడు దేశానికి దిక్సూచిగా మార్చిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.నాటి ప్రత్యేక తెలంగాణ పోరాటంలో నేడు బంగారు తెలంగాణ సాధనలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేస్తున్న కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం, బలగమన్నారు. మీరందరూ ఇచ్చిన సంపూర్ణ సహకారంతోనే తాను నియోజకవర్గాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇంటింటికి రక్షిత మంచినీరు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు, మూడు షిఫ్టుల్లో పరిశ్రమల నిర్వహణ, ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వులు, పెరిగిన భూముల ధరలు, కడుపు నిండా తిండి కంటి నిండా నిద్రతో ప్రతి తెలంగాణ బిడ్డ ఆనందంగా సంతోషంగా జీవిస్తున్నారన్నారు. పటాన్‌చెరు పట్టణంలో 300 కోట్ల రూపాయలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చెంపపెట్టులా వారి డిపాజిట్లు గల్లంతయ్యేలా తీర్పును ఇవ్వబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు పార్టీ అధ్యక్షులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-జోగిపేట

పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామని అందోల్ చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మంగళవారం అందోల్ నియోజకవర్గం స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల ప్లీనరీ సమావేశాన్ని జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. అంతకుముందు స్థానిక రాయల్ పాన్ షాప్ వద్ద పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సభా వేదిక వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజజ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలే పార్టీకి శ్రీరామరక్షా అని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ నాయకులంతా ఐక్యతను చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు తీర్మానాలను ప్రవేశపెట్టి వాటిని ఆమోదింపజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్, మఠం బిక్షపతి, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, వైస్ ఎంపీపీ పట్లోళ్ల మహేశ్వర్ రెడ్డి, జడ్పిటిసిలు మీనాక్షి సాయి కుమార్, అపర్ణ, పుల్కల్ ఎంపిపి చైతన్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, మండల రైతు సంఘం అధ్యక్షులు అశోక్, జిల్లా రైతు సంఘం సభ్యులు లింగాగౌడ్, ఆయా మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీని భూస్థాపితం చేస్తాం



- ప్రజల ఆశీస్సులు బీఆర్ఎస్‌పైనే
- ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలను భూస్థాపితం చేస్తామని.. ప్రజల ఆశీస్సులు బీఆర్ఎస్‌పైనే ఉన్నాయని ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం జుజాల్పూర్‌లో గల హెచ్ఆర్ ప్యాలస్ ఫంక్షన్ హాల్లో నారాయణఖేడ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రతినిధుల మహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అభి వృద్ధి ఎలా వుంది.. అంతకు ముందు ఎలా వుందో ప్రజలు ఆలోచించాలన్నారు. తెలంగాణకు మూడోసారి ముఖ్య మంత్రి కేసీఆర్ కావటం ఖాయమని జ్యోష్యం చెప్పారు. ఇక్కడ ఉన్నన్ని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఖేడ్ నియోజకవర్గం అన్ని విధాలుగా తన హయాంలో అభివృద్ధి చెందిందని గర్వంగా చెప్తున్నానన్నారు. ఖేడ్ నియోజకవర్గం వైద్య, విద్య రంగంలో మరియు నూతన రోడ్లు వేసుకున్నామన్నారు. కరెంట్ కోతలతో సతమతం అవుతున్న ఈ ప్రాంతంలో నూతన సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేసుకున్నామన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. రైతులకు నీరు పారుదల సౌకర్యం కోసం బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసుకుం టున్నామన్నారు. పరిపాలన సౌలభ్యం కొరకు నూతన మండలాలను ఏర్పాటు చేశామన్నారు. బీఆర్ఎస్ వ్యవస్థా పకులు, ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషిం చడం, ప్రధాని పీఠం అధిరోహించడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో, ఖేడ్ నియోజ కవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రపంచానికి చాటాలన్నారు. అలాగే 33 రకాల పలు అభివృద్ధి, సంక్షేమ అంశాల పై పలువురు నాయకులు ప్రసంగించారు. కాగా సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ప్లీనరీ సమావేశంలో అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జడ్పీ కోఆప్షన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్స్, పీఏసీఎస్ చైర్మెన్‌లు, మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ అండ్ సభ్యులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చాలి



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను మారుమూల గ్రామాల ప్రజల వద్దకు చేర్చడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్‌హాల్‌లో జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రతినిధుల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అలాగే తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి ప్లీనరీ సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమాన దృక్పథంతో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. ప్రతీ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన వారు ఉన్నారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని.. కాబట్టి లబ్ధిదారులందరి వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాలు ఏ మేరకు లబ్ధి చేకూర్చాయో తెల్సుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకా సుభాష్ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, నర్సింలు యాదవ్, సంగమేశ్వర్, స్వామి, రవీందర్, ప్రజా ప్రతినిధులు మహమ్మద్ తాజుద్దీన్, బసవ రాజ్, జాంగిర్, అబ్దుల్లా, మోతీరామ్, రాములు నేత, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జడ్‌పీ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేసిన వీవోఏలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న వీవోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌తో చేపట్టిన సమ్మె తొమ్మిదవ రోజుకు చేరుకుంది. కాగా మండల కేంద్రంలో చేపట్టిన జెండావిష్కరణ కార్యక్రమానికి జడ్‌పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ విచ్చేయగా వీవోఏలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జెడ్పీ చైర్ పర్సన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం అధ్యక్షులు మంజుల, కార్యదర్శి అనురాధ, కోశాధికారి దీప, ఉపాధ్యక్షులు జగన్, సహాయ కార్యదర్శి నవనీతతో పాటు నాయకులు ఆత్మా కమిగటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, నాయకులు రతన్‌లాల్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

డార్విన్ సిద్ధాంతాన్ని మళ్లీ పాఠ్యాంశాలలో చేర్చాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్



నవతెలంగాణ-మెదక్ టౌన్

డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం అంటే విద్యార్థుల్లో మూఢనమ్మకాలు పెంచడమే అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ అన్నారు. ఈ దేశంలో విద్యను మూఢత్వంలోకి నెట్టి విద్యార్థుల మెదడులలో విష బీజాలు నింపాలని, అలాగే కాషాయకరణం పెంచే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. జాతీయ ఉద్యమ వీరులు హిందూ ముస్లిం ఐక్యతను గాంధీ హత్య లాంటి వాటిని సబ్జెక్టులలో తొలగించడం చేస్తుందని తెలిపారు. డార్విన్ సిద్ధాంతం తొలగించడం లాంటి చర్యలు వలన బీజేపీ మళ్లీ పాత పద్ధతిలో విద్యార్థి మెదడులలో విషబీజాలు నింపుతున్నదని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ ఈ దేశ చరిత్రను మార్చి తన భావాజాలన్ని తీసుకుని రావాలని ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జగన్, రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ



నవతెలంగాణ-మెదక్ టౌన్

మే 1వ తేదీన జరిగే మేడే కార్యక్రమాలను జిల్లాలో జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కె నర్సమ్మ కోరారు. మెదక్‌లోని కేవల్ కిషన్ భవనంలో మంగళవారం జరిగిన గ్రామపంచాయతీ జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం రాకమునుపు కార్మికులు గత 150 సంవత్సరాల క్రితం హక్కుల సాధన కోసం తమ ప్రాణాలను అర్పించి, ఎన్నో హక్కులను పోరాడి సాధించుకున్నారన్నారు. పని గంటలు కనీస వేతనం పీఎఫ్, ఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం, ప్రసూతి సెలవులు కార్మిక వర్గానికి ఉపయోగపడే అనేక రకాల చట్టాలను సాధించుకున్నా. వాటిని అమలు చేయకుండా నేడు పాలకులు కార్మిక వర్గానికి ద్రోహం చేస్తున్నారన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గంపైన పెద్ద ఎత్తున దాడి చేసిందన్నారు. కార్మికులకు సరైన వేతనాలు చెల్లించకుండా శ్రమదోపిడి చేస్తూ అతి తక్కువ వేతనాలను అందిస్తూ కార్మిక వర్గానికి శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. కార్మికవర్గం రక్త తర్పణం చేసి సాధించుకున్నే హక్కుల సంరక్షణ కోసం కార్మిక వర్గం అంతా ఐక్యంగా భవిష్యత్ పోరాటాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పాలకులు ఎక్కువ గంటలు పని చేయించుకుని అత్యంత దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారన్నారు. కార్మిక వర్గానికి ఉపయోగపడే చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి అన్యాయం చేసిందన్నారు. ప్రతి సంవత్సరం మే 1వ తేదీన కార్మికులు తాము పోరాడి సాధించుకున్న హక్కుల రోజును ప్రపంచమంతా కార్మిక వర్గ పండగగా నిర్వహించుకుంటామన్నారు. అదే విధంగా మెదక్ జిల్లాలోని ప్రతి గ్రామంలో సీఐటీయూ జెండావిష్కరణ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్, ఆసిఫ్, శేఖర్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు దేశ రాజకీయాల్లో అవకాశమివ్వాలి

- రెపరెపలాడిన బీఆర్ఎస్ జండా ఆవిష్కరణ
- సభలో రెపరెపలాడిన గులాబీ
- దేశ రాజకీయాల్లో కీలకంగా పని చేస్తాం





నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు భారీ గజమాలతో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి స్వాగతం పలికారు. మెదక్ పట్టణంలోని గోల్ బంగ్లాలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ప్రతినిధుల సభ పినకవహిం,ఆనేజ ఈ సభకు ఆయా గ్రామాల నుంచి కార్యకర్తలు మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సభలో 12 తీర్మానాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా ప్రతినిధుల సభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. దళితులు ఆర్థిక స్వాలంబన కోసం దళిత బంధు ప్రవేశ పెడుతున్నామని, అందరికి దళిత బంధు అమలయ్యేలా కృషి చేస్తామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాకముందు కాంగ్రెస్ బీజేపీ పార్టీ అధికారంలో ఉండగా తెలంగాణ అభివృద్ధి జరగలేదని కొట్లాడి కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం రాష్ట్రంలో అణగారిన ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని ముఖ్యమంత్రి ఆంధ్ర పాలకులు తెలంగాణకు తీరని అన్యాయం చేశారని. అణగారిన ప్రజల కోసం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పంట పొలాలకు నీరు అందే విధంగా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. పల్లె ప్రకృతి వనం, డంపు యాడల నిర్మాణం, స్మశాన వాటిక మిషన్ భగీరథ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కరోనా వల్ల కొంతమేరకు పథకాలను అమలు చేయకపోవడం వాటిని పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను రెండవసారి గెలిపించాలని వారే తన బలం, బలగమని వారికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సచివాలయం పక్కనే పెట్టడం శుభపరిణామమన్నారు. మీ ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేను అయ్యానని, మీ రుణాన్ని తీర్చుకుంటానన్నారు. గతంలో తెలంగాణ ఎంత ఘోరమైన పరిస్థితి ఉండే..సీఎం కేసీఆర్ అయ్యాక తెలంగాణ ఎంతో అభివృద్ధి పరిచారని తెలిపారు. మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి ఇవో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు గుర్తింపునిస్తాం

- దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకే బీఆర్ఎస్ ఏర్పాటు
- ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ రాష్ట్ర తరహాలో దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపేందుకే సీఎం కేసీఆర్ ప్రాంతీయ పార్టీగా ఉన్న టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్ పార్టీ పేరుతో జాతీయ పార్టీగా స్థాపించారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో నర్సాపూర్ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిశీలకులు ఎగె మల్లేశం, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ రంగాల ద్వారా ప్రజలకు అందిస్తున్న 9 తీర్మానాలపై ఆయా మండలాల అధ్యక్షులు తీర్మానం ప్రవేశపెట్టి సమావేశంలో ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వ హయంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా వంటి కార్యక్రమాలు తెలంగాణలో ప్రవేశపెట్టాడన్నారు, ఈ సంక్షేమ పథకాలన్నీ బిజెపిపార్టీ పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. అంతేగాక కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్‌తో నర్సాపూర్ నియోజకవర్గానికి సాగు నీరు అందించి సస్యశ్యామలం చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను మెచ్చుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి తేవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించి మళ్లీ కేసీఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా చేయాలని రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు. అనంతరం జిల్లా పరిశీలకులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి మంచి పట్టు ఉందన్నారు. సీఎం కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి పట్ల ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉందన్నారు. దీంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందని నర్సాపూర్ నియోజకవర్గానికి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే మదన్ రెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు కల్లూరి హరికృష్ణ, నర్సింలు, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, మైనార్టీ నాయకుడు హబీబ్ ఖాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, జెడ్పీటీసీలు బాబ్యా నాయక్,, మేఘమాల, ఆంజనేయులు,, బీఆర్ఎస్ పార్టీ శివంపేట మండల అధ్యక్షులు రమణ గౌడ్, కొడిపల్లి సార రామ గౌడ్, నాయకులు ఆంజనేయులు గౌడ్, బండారి గంగాధర్, నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపీటీసీలు సర్పంచులు ఎంపీటీసీలు సర్పంచ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల సమావేశానికి తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల ఆదేశానుసారం నియోజకవర్గ కేంద్రాల లో నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొనడానికి నార్సింగి మండల పార్టీ నేతలు తరలి వెళ్ళారు. మెదక్ నియోజకవర్గంలో మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, దుబ్బాక నియోజకవర్గంలో మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మండలంలోని ఆయా నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొనడానికి వెళ్ళారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం వారు మెదక్‌కు దుబ్బాక నియోజకవర్గం వారు దుబ్బాక సభలకు తరలి వెళ్లారన్నారు. మహారాష్ట్ర లోని రైతులు, ప్రజలు పోటీ పడి పార్టీలో చేరుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో రైతులకు, మహిళలకు అందుతున్న సంక్షేమ పథకాలు తమకూ కావాలని, స్వచ్ఛందంగా చేరుతున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు సభలకు తరలి వెళ్ళారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే అభివృద్ధి

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట : ఇందిరమ్మ రాజ్యంలోనే అన్ని విధాల అభివృద్ధి సాధించామని, కేసీఆర్ హయాంలో తెలంగాణ వెనుబడిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం కిష్టాపూర్, బి కొండాపూర్ గ్రామాలలో మంగళవారం ఆత్మగౌరవ యాత్రలో భాగంగా ముత్యంరెడ్డి ఆశయ సాధనకై ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంద్రమ్మ రాజ్యం ఎవరు మరుస్తలేమని ప్రజలు శ్రీనివాసరెడ్డికి తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వాస్తవంగా ఇందిరమ్మ రాజ్యంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తీర్చకుండా ఇతర రాష్ట్రాలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారన్నారు. చింతకాయలు అమ్ముకునే వ్యాపారి రోజు చింతకాయలు అమ్ముకుంటూ వాటితో బాగా సిరి సంపదలు ఎక్కువై, చింతకాయలకు కొంకుడాలు అని పేరు పెట్టారనే విధంగా టీఆర్ఎస్ పరిస్థితి ఉందన్నారు. టీఆర్ఎస్‌కు బదులు బీఆర్ఎస్ అని పేరు మార్చారన్నారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ లేదు, నిరుద్యోగ సమస్య తీరలేదు, నిరుద్యోగ భృతి లేదు, ఇంట్లో ఉన్న ఐదుగురు వృద్ధాప్య పింఛను గుంజుకొని ఒక్కరికి రూ, 2000 ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ఇక రేషన్ కార్డుల విషయానికొస్తే ఇప్పటివరకు దిక్కులేవు, ప్రతి విషయంలో ఫెయిల్యూర్ ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలోనే ఏమి చేయలేక, కేంద్రంలో ఏదో ఒరగబెడతానని ముందుకు పోతుందని ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తించాలని, మరొక్కసారి కేసీఆర్‌కు ఓటు ఓటు వేస్తే ఒంటి మీద బట్టలు కూడా ఉండవన్నారు. ప్రతి ఒక్కరు ఆలోచించి యువత, తల్లిదండ్రులు, ప్రజలందరూ ఆలోచించి కాంగ్రెస్ పాలన వస్తే ఎంత అభివృద్ధి జరిగిందో, ఆ అభివృద్ధిని కూడా ముత్యం రెడ్డి పాలనలో దుబ్బాక నియోజకవర్గంలో చూసామన్నారు. తనను గెలిపిస్తే మండలంలోని అన్ని గ్రామాలలో కచ్చితంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వడ్ల నవీన్, కాశబోయిన శ్రీనివాస్, స్టాలిన్ నరసింహులు, కొండ శ్రీనివాస్, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు













నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండావిష్కరణ అనంతరం బాబు, గ్రామ సర్పంచ్ ఎఱ్ఱం అశోక్ గుప్తా నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నాడు అపహాస్యం చేసిన వారే నేడు పార్టీ ఎదుగుదలను చూసి ఆశ్చర్య పోతున్నారని, రాష్ట్ర పార్టీగా ఆవిర్భవించి జాతీయ పార్టీగా ఎదిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే పాలన సాధ్యం కాదన్న వారే బీఆర్ఎస్ పార్టీ పాలనను మెచ్చుకునేంతగా సీఎం కేసీఆర్ సుపరి పాలనను అందిస్తు న్నారన్నారు. పక్క రాష్ట్రాల వారు సైతం తమను తెలంగాణలో కలుపుకోవాలని, తెలంగాణలో అందిస్తున్న పథకాలు తమకూ కావాలంటున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి జాతీయ స్థాయిలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నార నాడానికి సోమవారం మహారాష్ట్రలో జరిగిన సభే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షుల తో పాటు సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఎర్రం అశోక్ గుప్తా, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు ఎండీ షఫీ, రైతు బంధు అధ్యక్షుడు లింగా రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఎండీ బాకర్, సొసైటీ మాజీ చైర్మన్ తౌర్యా నాయక్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి రావు, చారీ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని అన్ని గ్రామాలలో పార్టీ గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో పార్టీ అధ్యక్షులు ఘనంగా నిర్వహించారు. తూప్రాన్‌లో మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఉదయం నుంచే గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్‌పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పాల్గొనగా మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్‌పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలంతా కేసీఆర్ వైపే ఉన్నారని రాబోయే ఎన్నికల్లో తిరుగులేని మేజారిటీతో గెలుపొంది మూడవ సారి అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, నాయకులు పంజా భిక్షపతి, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, వర్గంటి రాహుల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, కోనాయిపల్లి ఉపసర్పంచ్ మన్నె దర్మేందర్, కూచారం నరేష్‌ముదిరాజ్, ఐలయ్యయాదవ్, రతన్‌లాల్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పోతారంలో జెండాను ఆవిష్కరించిన ప్రభాకర్‌రెడ్డి

పార్టీ ఆవిర్భావం సందర్భంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆదేశాలతో చేపట్టిన జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని పోతారం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వీరేశ్‌లతో పాటు, పర్కిబండా గ్రామంలో సర్పంచ్ పూల అర్జున్, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ అధ్యక్షులు బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. మెదక్‌లో జరిగే ప్లీనరీ సమావేశానికి నిజాంపేట మండల కేంద్రం నుంచి మండల బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ సిద్ధరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. భారత దేశంలో పక్క రాష్ట్రాల వారు కూడా తెలంగాణ రాష్ట్రం వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. మెదక్ ఎమ్మెల్యేపద్మాదేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగే ప్లీనరీ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు అమర సేనా రెడ్డి, గేమ్సింగ్, నిజాంపేట ఉపసర్పంచ్ బాబు, సొసైటీ చైర్మన్లు అందేకొండల్ రెడ్డి, బాపు రెడ్డి, ఎంపీటీసీలు బాల్రెడ్డి, సురేష్, కోఆప్షన్ సభ్యులుగౌస్, బీఆర్ఎస్ శ్రేణులు వై వెంకటేశం, మావురం రాజు, సంగుస్వామి, రంజిత్ గౌడ్, తిప్పన గుల్ల యాదగిరి, దయాకర్, సంపత్, దుబ్బ రాజా గౌడ్, గోపరి నర్సింలు, లక్ష్మీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలి ఘనపూర్ : బీఆర్ఎస్ పార్టీ మండలంలోని ఆయా గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు జెండావిష్కరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండలంలోని కూచన్ పల్లి గ్రామంలో ఎంపీపీ నారాయణరెడ్డి, బ్యాతోల్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తొగిట గ్రామంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ జెడ్పీటీసీ సుజాత శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో గ్రామ గ్రామాన ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి. జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులతో కలిసి టీఆర్ఎస్ ప్లీనరీ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నర్సాపూర్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలి వెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ జెండాను గ్రామాల అధ్యక్షులు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం నర్సాపూర్‌లో జరిగే బీఆర్ఎస్ ప్లీనరీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మళ్లీ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందన్నారు. సంక్షేమ పథకాలతోనే పార్టీ గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి. నాయకులు పాల్గొన్నారు.

నిజాంపేటలో వేడెక్కిన రాజకీయాలు

మాదే గెలుపు అంటున్న ప్రధాన పార్టీల నాయకులు
రాజకీయ వేడికి వాడిన కమలం



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ నియోజకవర్గంలోనే కాకుండా నిజాంపేట మండలములో ప్రధాన పార్టీల రాజకీయ నాయకులు పలు కార్యక్రమాలలో పోటీలు పడి పాల్గొంటున్నారు. అధిష్టానం టిక్కెట్టు నాకే ఇస్తుంది అంటూ ప్రచారాలు జోరుగా చేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు, పేద కుటుంబాలకు, అనాథ పిల్లలకు, పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు, దేవాలయాలకు చందాలు, డబ్బులు ఖర్చు పెడుతున్నారు. ఎన్నికలకు 7 నెలల సమయం మాత్రమే ఉన్నందున నాయకులు మాత్రం ఎవరి ప్రచారంలో వారు దూసుకుపోతున్నారు. మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం బీరప్ప పండుగ జరిగిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి బీరప్ప కళ్యాణానికి దర్శించుకోగా, బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గం టిక్కెట్ ఆశిస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మైనంపల్లి రోహిత్ రావు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి ఒకే రోజు నలుగురు నాయకులు బీరప్ప గుడి వద్ద తారసపడ్డారు. ఒకరి తర్వాత ఒకరు అంటూ హడావుడిలో బీరప్ప కళ్యాణాన్ని దర్శించుకోవడం జరిగింది. గొల్ల కురుమలు మాత్రం ఏ నాయకుడు వచ్చినా సాధారంగా ఆహ్వానించి వారి సాంప్రదాయాల ప్రకారం శాలువాగప్పి గొంగడి కప్పడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీలో మాత్రం ప్రస్తుత ఎమ్మెల్యే కాకుండా, ఇద్దరూ టిక్కెట్టు కావాలంటూ పట్టు పట్టడంతో అధిష్టానానికి తలనొప్పిగా మారింది అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డికే టికెట్ కచ్చితంగా వస్తుంది అంటూ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి వర్గం, లేదు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి కచ్చితంగా టిక్కెట్టు అధిష్టానం ఇచ్చి తీరుతుంది అంటూ ప్రస్తుత ఎమ్మెల్యే వర్గం , కచ్చితంగా మైనంపల్లి రోహిత్ రావ్‌కే టికెట్ వస్తుందని అధిష్టానం మాట కూడా ఇచ్చిందని వారి వర్గం ప్రచారం చేస్తుంది. ఎవరికి టికెట్ వచ్చిన కాంగ్రెస్‌కు మాత్రం లాభం చేకూరుతుందని, బీఆర్ఎస్‌లో ఏ వర్గానికి టికెట్ ఇచ్చిన ఒక వర్గం మాత్రం కాంగ్రెస్‌కు కచ్చితంగా మద్దతు తెలుపుతుందని ధీమాలో కాంగ్రెస్ శ్రేణులు ధీమాగా ఉన్నారు. ఇప్పటికీ నిజాంపేట మండలంలో మాత్రం కమలం పార్టీ నాయకులు మాత్రం ప్రచారంలో మాత్రం వెనుకబడ్డారని చెప్పొచ్చు. ఈ రెండు పార్టీలను ఢీకొట్టే కమల నాయకుడు ఎవరు వస్తారో ఏమో వేచి చూడాల్సిందే.

విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం

విద్యుత్ ఆపరేటర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి
పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ మ్యాడమ్ బాలకృష్ణ



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

జిల్లాలో విద్యుత్ సబ్ స్టేషన్‌లో పనిచేసే ఆపరేటర్‌లను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామికమని పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాడెం బాలకృష్ణ అన్నారు. మంగళవారం తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యల పరిష్కార సాధనకై నిరవధిక సమ్మె చేయడానికి ప్రయత్నించిన మండల ఆర్టిజన్లను పోలీసులు ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మ్యాడమ్ బాలకృష్ణ హవేలీఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఆపరేటర్లను కలిసి వారి సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్‌ను రద్దు చేస్తూ ఏపీఎస్ ఈబి సర్వీసులు అమలు చేయాలని, కార్మికులను విద్యార్హతలను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని, కార్మికులకు రూల్ పర్సనల్ పే బేసిక్‌లో కలుపుతూ 50% పిఆర్సి అమలు చేయాలని, నూతనంగా నియమించబడిన ఉద్యోగులకు 35% పిఆర్సి అమలు చేయాలని ట్రాన్స్ కో, జెన్ కో ఎస్పీడీసీఎల్ ఎన్పీడీసీఎల్‌లో ఐడి నెంబర్ కలిగి ఉన్న కార్మికులు అందరిని ఆర్టిజన్లుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలుపరిచి తెలంగాణ ఆపరేటర్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ అంటే కార్మికులు బజారున పడటం కాదని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిలబడి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హఫీస్ ఉద్దీన్, నాగిరెడ్డి, అక్బర్, సాల్మన్, నవీన్, విద్యుత్ యూనియన్ నాయకులు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మకు బోనాలు



నవతెలంగాణ-నిజాంపేట : గంగ భవాని కల్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గంగపుత్ర కులస్థుల ఆధ్వర్యంలో జల పందిరితో పాటు పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగిలి పల్లి రమేష్ మాట్లాడుతూ గంగ భవాని కల్యాణ మహోత్సవంలో భాగంగా అమ్మవారికి పోచమ్మ బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. అమ్మవారి దయతో రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర కుల పెద్దలు రమేష్, యాదగిరి, ముత్తయ్య, గణేష్, బాల్ నర్సు, రవి, బాల్ నరసింహులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
బుధవారం 26 ఏప్రిల్ 2023



శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన మంత్రి



నవ తెలంగాణ - సిద్దిపేట

శ్రీ చైతన్య విద్యార్థులు ఇన్ స్పో పరీక్షలో మంచి ఫలితాలను సాధించడంతో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు తన క్యాంప్ కార్యాలయంలో వారిని అభినందించారు. చక్రిక లాప్ టాప్, శ్రీవాస్తవ టాబ్, వంద మంది విద్యార్థులు ప్రత్యేక బహుమతులు, సుమారు వెయ్యి మంది గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికేట్‌తో విజయం సాధించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు బహుమతులు అందించి, అభినందించారు. జీవితంలో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల విజయం పట్ల సిద్దిపేట శ్రీచైతన్య నాలుగు బ్రాంచ్‌ల ప్రధానఉపాధ్యాయులు, డీన్ లు, ఇంచార్జ్ లు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీవిద్య, శ్రీధర్ , డీజీఎం లక్ష్మణరావు , ఆర్ ఐ రాజు , కోఆర్డినేటర్ లక్ష్మీ నాయుడు విజేతలను అభినందించారు.

పశువైద్య కళాశాల స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



నవ తెలంగాణ కొండపాక: సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం అతి సమీపంలో 30 ఎకరాల విస్తీర్ణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్న పశువైద్య కళాశాల కోసం కేటాయించిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ మంగళవారం పరిశీలించారు. టిఎస్ఎంఎస్ఐడీసీ ఇంజనిర్ అధికారులు, నిర్మాణ ఏజెన్సీ, పశువైద్య యూనివర్సిటీ బృందం, ఎడి సర్వేయర్, స్థానిక తహసిల్దార్ అందరు కలిసి మ్యాప్ ద్వారా కళాశాల నిర్మాణం గురించి వివరించారు. కళాశాల ఆవరణ చుట్టూ 10 మి ఒకటి చొప్పున స్తంభాలు పాతాలని ఎడి సర్వేయర్ వినయ్ కుమార్ కి తెలిపారు. ఆవరణలో పెద్ద పెద్ద కరెంట్ స్తంభాలు తియ్యడానికి డిమాండ్ నోటీస్ తయారు చేయ్యాలని విద్యుత్ శాఖ ఎస్ఇకి తెలిపారు. భవిష్యత్తు తరాలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నిర్మాణ ఎస్టిమేట్ టెండర్ ను ఫైనల్ చెయ్యాలి. స్థలాన్ని చదును తర్వాత అతి త్వరలో జిల్లా మంత్రి హరీష్ రావు చే శంకుస్థాపన కార్యక్రమానికి సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

అంగన్వాడీలో ప్రీస్కూల్ మేళా



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలో గండిపల్లి సెక్టార్‌లో ఉన్న గౌరవెల్లి అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ మేళాను మంగళవారం అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ జయమ్మ హాజరై మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలపై తలులకు సూచన చేశారు. ప్రతి ఒక్కరు అంగన్వాడీలో ఇచ్చే గుడ్లను, పోషకాహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత, ఐసిడిఎస్ బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేసిన ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ సభ్యులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన నమిలే నర్సింలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పేద కుటుంబ పరిస్థితి గురించి గ్రామానికి చెందిన బందారం అశోక్‌గౌడ్ ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారికి తెలియజేశారు. స్పందించిన ఫౌండేషన్ సభ్యులు మంగళవారం క్వింటల్ బియ్యాన్ని అతని భార్య సత్తవ్వకు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రేబర్తిలో ప్రపంచ మలేరియా దినోత్సవం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ మాట్లాడుతూ మలేరియా నిర్మూలనకు ఇట్టి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ఆయన తెలిపారు పాత టైర్లు కొబ్బరి బొండాలు ఇంటి అవరణ లో పడేయడం వల్ల దోమలు అధికంగా వృద్ధి చెందుతాయన ఆయన తెలిపారు దోమలు పెరగకుండా ఇంటీ చుట్టూ నీరు నిల్వ లేకుండా చూడాలని ,చిన్న పిల్లలకు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలని ఆయన తెలిపారు. ఏఎన్ఎం మల్లోత్రి, ఆశ కార్యకర్తలు యశోద, కనకలక్ష్మి, కవిత, అంగన్వాడీ కార్యకర్తలు నిర్మల, జ్యోతీ, వీఆర్ఏ లక్ష్మీ పాల్గొన్నారు.

ఉద్యానవన శాఖ జిల్లా అధికారిగా సునీత



నవతెలంగాణ కొండపాక

జిల్లా ఉద్యానవనశాఖ అధికారిగా పి.సునీత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉద్యానవన మరియు సెరికల్చర్ పంటల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లాలో వడగండ్ల వాన వల్ల దెబ్బ తిన్న పండ్ల తోటల వివరాలను యుద్ధప్రాతిపదికన సేకరించాలని కలెక్టర్ తెలిపారు.

భూమి అవకతవకలపై భూసేకరణ అధికారికి ఫిర్యాదు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులోని 124 సర్వే నంబర్‌లో పారిశ్రామిక సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం 368 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ చేపట్టింది. ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందజేస్తుండడంతో... తహసీల్దార్, అధికారులు అవకతవకలకు పాల్పడుతూ అసలైన రైతులకు అన్యాయం చేస్తున్నారని పలువురు ఆరోపించారు. మంగళవారం జిల్లా సేకరణ అధికారికి ఫిర్యాదు చేసినట్టు బాధిత కనగండ్ల బాబు తెలిపారు.

నేడు రేషన్ డీలర్ల సమావేశం



నవతెలంగాణ-దుబ్బాక

రేషన్ డీలర్ల గౌరవ వేతనం పెంపు, ఇతర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 26న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తాడూరి బాలాగౌడ్ ఫంక్షన్ హాల్‌లో రేషన్ డీలర్ల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు రేషన్ డీలర్ల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, జిల్లా గౌరవాధ్యక్షుడు మంద లక్ష్మారెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల జాయింట్ యాక్షన్ కమిటీ, సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశానికి డీలర్లందరూ హాజరు కావాలని కోరారు. ఎస్.నాగరాజు గౌడ్, ఈ.స్వామి, విజయభాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి ఉన్నారు.

వడగండ్ల వానతో అపార నష్టం













భారీగా దెబ్బతిన్న వరి పంటలు

నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక, అక్బరుపేట మండలంలో కురిసిన వడగండ్ల వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రాల్లో మంగళవారం భారీగా ఉరుములు, మెరుపులతో వడగండ్ల వర్షం కురిసింది. పోతారెడ్డిపేట, తాళ్లపల్లి, చిన్ననిజాంపేట, రామేశ్వరంపల్లి, బొప్పాపూర్, ఎనగుర్తి, చౌదర్‌పల్లి, చిట్టాపూర్, హబ్సిపూర్, రామక్కపేట, రఘోత్తంపల్లి, ఆకారం, శిలాజినగర్ తండా, చికోడ్, పోతారం, ఆకారం, పద్మశాలి గడ్డ, బల్వంతాపూర్, గంభీర్ పూర్, అచ్చుమాయపల్లి, నరేండ్ల గడ్డ, కమ్మర్‌పల్లి, వెంకటగిరి తండా, రామక్కపేట, పరశురాం నగర్, రాజక్కపేట, అప్పనపల్లి, హసన్ మీరాపూర్, పెద్దగుండవెల్లి, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి గ్రామాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఈదురుగాలు, భారీ వడగండ్ల వర్షం కారణంగా వరి పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయి. చేతికందిన పంట నేలరాలడంతో రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారు. మరోవైపు వడగళ్ల వర్షం కారణంగా నష్టపోయిన సన్నకారు, చిన్నకారు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట వివరాలు నమోదు చేసుకుని ఉన్నతాధికారులకు నివేదికలు అందజేసి నష్టపరిహారం ఇప్పించాలని ప్రజా ప్రతినిధులు, యువ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక: దుబ్బాక పురపాలిక కేంద్రంతో పాటు పురపాలిక పరిధిలోని లచ్చపేట, ధర్మాజీపేట, దుంపలపల్లి, మల్లాయపల్లి, చేర్వాపూర్ వార్డుల్లో, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సైతం మంగళవారం సాయంత్రం వడగళ్లవాన కురిసింది. సాయంత్రం 5 గంటల వరకు ఎండగానే ఉన్నా ఆ తర్వాత చిన్నగా చినుకులతో వాన మొదలైనది. దాదాపుగా దుబ్బాక మండల వ్యాప్తంగా అన్నిచోట్ల వడగళ్ల వాన కురిసింది. దీంతో కోతకు వచ్చిన వరి పంట నేలరాలిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోతలు పూర్తై కల్లాల్లో ఆరబెట్టుకున్న ధాన్యం కుప్పలు కాస్త నీళ్లపాలు కావడంతో బాధిత రైతులు బోరుమంటున్నారు.

నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. దీంతో వరి పంటలు దెబ్బతిన్నాయి.

నవ తెలంగాణ మెదక్ టౌన్ : జిల్లా కేంద్రంలో సాయంత్రం ఈదురుగాలితో కూడిన భారీ వడగళ్ల వాన కురియడంతో పాత బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న భవనం గోడకూలింది. పక్కనే ఉన్న పెంకుటిల్లుతో పాటు రెండు బైకుల మీద పడడంతో... బైకులు ధ్వంసమయ్యాయి. పట్టణంలో భారీ ఎత్తున వడగండ్ల వాన పడడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.

నవతెలంగాణ-తొగుట: మండల వ్యాప్తంగా సాయంత్రం కురిసిన బారి గాలి వానకు రోడ్లపై, విద్యుత్ స్తంభాలపై బారి చెట్లు విరిగి పడ్డాయి.

గ్రామాలన్నీ అంధకారంలో పడ్డాయి. ఎల్లారెడ్డిపేట,మెట్టు ప్రాంతంలో రోడ్లపై చెట్లు విరిగి పడడంతో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు రాత్రి పూట కావడంతో చీకటిలో ఎటు వెళ్లలో తెలియక అనేక ఇబ్బందులు పడ్డారు. వరదరాజు పల్లి, గోవర్ధనగిరి, గుడికందుల, ఎల్లారెడ్డి పేట గ్రామంలో వడగళ్ల తో గాలివాన కురినట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్ట పడి పండించిన వరిపంట వడగళ్ల వర్షానికి నెల పాలైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ పథకం అందని ఇల్లు లేదు







- ఆకు పచ్చని తెలంగాణకు కారణం కాళేశ్వరం
- దేశంలో అత్యంత యాసంగి పంట తెలంగాణ లోనే
- తుది శ్వాస వరకు నియోజకవర్గ ప్రజల సేవకే
- ప్లీనరీ సమావేశంలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ - చిన్నకోడూరు

చరిత్రను కొందరు సిరాతో, మరికొందరు నెత్తుటితో రాస్తే తెలంగాణలో కాళేశ్వరం ద్వారా సీఎం కేసీఆర్ ఆకుపచ్చ చరిత్ర రాశారు. బీఆర్ఎస్ ఏర్పాటుతో మరో చరిత్ర కాబోతుంది' అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట శివారులోని రంగనాయకసాగర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన చిన్నకోడూరు మండలం నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి అంశాలు, కేంద్రం వివక్షపై 12 తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ మనమంతా గులాబీ నీడలో చల్లగా ఉన్నామంటే దానికి కారణం కేసీఆర్ పడ్డ శ్రమ అని అన్నారు. దేశంలో అత్యధికంగా 57 లక్షల ఎకరాల్లో వరి సాగు తెలంగాణలోనే అన్నారు. కేసీఆర్ పథకం అందని ఇల్లు రాష్ట్రంలో లేదన్నారు. ఆనాడు మనుషులకే కాదు మూగ జీవాలకు సైతం గ్రాసం లేని దుస్థితిలో పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని, ఈరోజు మన రాష్ట్రానికే కాదు, ఇతర రాష్ట్రాలకు అన్నం పెట్టే స్థితికి ఎదిగామని అన్నారు. కేంద్రంలోని బీజేపీ నేతలు రాష్ట్ర ప్రగతిని ఢిల్లీలో మెచ్చుకొని, ఇక్కడ గల్లీలో తిడతారని ఎద్దేవా చేశారు. మోడీ తప్పులను ఎత్తి చూపితే తిడతారా అని, అడగొద్దా, అడిగితే ఈడీలు, ఐటీలు, సీబీఐలను ఉసిగొల్పుతారని అన్నారు. దేశంలో ఎక్కడికిపోయినా అబ్‌కీబార్ కిసాన్ సర్కార్ అని కేసీఆర్‌కు జేజేలు పలుకుతున్నారని తెలిపారు. కేసీఆర్ ద్వారా తెలంగాణ ఖ్యాతి, గౌరవం పెరుగుతోందని అన్నారు. ఏనాటికైనా కేసీఆర్‌కు తెలంగాణ మీద ఉండే ప్రేమ, మోడీకి, రాహుల్ గాంధీకి ఉంటుందా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే తాము నాయకులైతామని అనుకుంటే పొరపాటని, ప్రజల్లో మరింత పలుచన అవుతారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని ట్రిక్కులు చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. నిజాలను ఖచ్చితంగా మాట్లాడాలని, ప్రచారం చేయాలని, లేదంటే అబద్దాలు రాజ్యం ఎలుతాయని అంబేద్కర్ చెప్పారన్నారు. ఒకప్పుడు ఎన్నికల నినాదాలు నేడు కళ్ల ముందు నిజాలుగా మారాయన్నారు. అయ్యా మోడీ.. మన్ కీ బాత్ కాదు మా కిసాన్ బాత్ వినండి అని సూచించారు. సమాధులు తవ్వాలని ఒకడు, భవనాలు కూలకొడతానని ఇంకొకడు అంటున్నారని, కూల గొట్టే వాళ్లు కావాలా లేక ప్రగతికి పునాదులు వేసే వాళ్లు కావాలో తేల్చుకోవాలని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 18వ వార్డ్‌లో బీఆర్ఎస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. బీఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ధృడ సంకల్పంతో గజ్వేల్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని, సీఎం కెసిఆర్ నేతృత్వంలో బి ఆర్ ఎస్ పార్టీ భారతదేశ వ్యాప్తంగా ఇంటింటికి చేరువ అవుతుందని అన్నారు. పక్క రాష్ట్రాల నేతలు అధికారులు తెలంగాణ అభివృద్ధిని చూడడానికి వరుస కడుతున్నారని తెలంగాణ మాదిరి మా రాష్ట్రాలు కూడా కావాలని అంటున్నారని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ గణనీయ మైన అభివృద్ధి చెందుతుందని ఇంకా మరిన్ని పనులు దశల వారీగా కొనసాగుతాయని మనం అంత బి ఆర్ ఎస్ పార్టీకి వెన్ను దన్ను గా వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,కో ఆప్షన్ సభ్యులు,డైరెక్టర్లు,బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు, ఎస్ సీ సంతోష్,ప్రవీణ్,బిక్షపతి,వార్డ్ సీనియర్ నాయకులు రాజారాం, జయసింహ రెడ్డి, నారాయణ రెడ్డి, మల్లేశం యువకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-అక్కన్నపేట : అక్కన్నపేట మండల కేంద్రంతో పాటు రామవరం గౌరవెల్లి గండిపల్లి చౌటపల్లి, జనగామ, బొడిగపల్లి, గోవర్ధనగిరి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు, సర్పంచులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆయా గ్రామాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎగరవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి సాధిస్తుందన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలో పలు సంక్షేమ పథకాలతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి హుస్నాబాద్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ వేడుకలకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్, సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య, నాయకులు కొక్కుల రమేష్, మాంకాల అంజయ్య, బాల్‌రాజు, ఐలయ్య, శ్రీనివాస్, బాలనర్సు, సుధీర్, తాటిపాముల శ్రీనివాస్, వికాస్, రాజు, శ్రీరామ్, బాలరాజు, యాదగిరి, బాలయ్య, మహేందర్, అశోక్, ఆంజనేయులు, దుర్గయ్య, మాంకాల రమేష్, నరేష్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి పరిహారం అందించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల సిద్దిపేట జిల్లాలో వరి, పండ్ల తోటలు, కూరగాయ పంటలు ధ్వంసమయ్యాయని, దీనితో రైతులకు తీరని నష్టం కలిగిందని, మార్కెట్లలో వేగవంతంగా కొనుగోలు చేయకపోవడం మూలంగా ధాన్యం తడిసిపోయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా బృందం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుంచి అకాల వర్షాలు, వడగండ్లు పడి పంటలన్నీ ధ్వంసమయ్యాయని, దీంతో ఆరుగాలం కష్టపడి, అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి తీరా పంట చేతికి వచ్చే సమయంలో పంటలు నేలపాలవ్వడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం సమగ్రమైన సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేసి రైతాంగానికి ఎకరాకు రూ.40 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించామని చెబుతున్నప్పటికీ జిల్లా వ్యాప్తంగా కొనుగోలు ప్రారంభం కాలేదని తెలిపారు. ప్రారంభమైన చోట వేగవంతంగా కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడం మూలంగా రైతులు మార్కెట్లలో కాపలా కాస్తున్నారన్నారు. నిన్నమొన్న కురిసిన వర్షాల వల్ల మార్కెట్లలో ధాన్యం తడిసిపోయి రైతు దిక్కుతోచని స్థితిలో ఆవేదనతో ఉన్నాడని తెలిపారు. ప్రభుత్వం వెంటనే తేమ పేరుతో కాలయాపన చేయకుండా, తరుగు, బిల్లులలో కోత లేకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. తడిసిన ధాన్యం నష్టాన్ని మార్కెట్‌లే భరించాలని మార్కెట్లలోకి రైతులు తీసుకువచ్చిన ధాన్యం తడవకుండా పరికరాలను రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, నాయకులు జాలిగపు శిరీష, కొండం సంజీవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలి

హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడాల కనకయ్య



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డ్ వెంటనే ఏర్పాటు చేయాలని హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు జిల్లా మామిడాల కనకయ్య డిమాండ్ చేశారు. జీపుజాతలో భాగంగా మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు స్టేజి వద్ద హమాలీ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు లేకపోవడం మూలంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బస్తాలు మోస్తున్నప్పుడు ప్రమాదాలు జరిగితే వారికి ఎలాంటి నష్టపరిహారం ప్రభుత్వం నుండి అందడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే హమాలీ కార్మికులకు ప్రమాదాలు వాటిల్లినప్పుడు నష్ట పరిహారం అందించాలన్నారు. సహజ మరణం రూ.ఆరు లక్షలు, ప్రమాదవశాస్తు మరణిస్తే రూ.10 లక్షలు, గాయాలపాలైతే పని దినాలకు వేతనాన్ని లెక్క కట్టించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు కల్పించి అన్ని విధాల సహకారాలు అందించాలని అన్నారు. 55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికుడికి రూ.6 వేల పెన్షన్ అందించాలని. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. హమాలీ యూనియన్ మండల నాయకులు రాజు, యాదగిరి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నుంచి కత్తుల భాస్కర్‌రెడ్డి బహిష్కరణ



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్‌రెడ్డిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు ఆ పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో ప్రకటించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం పోతిరెడ్డిపల్లి, కడవేరుగు గ్రామాల పార్టీ శాఖల సభ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వెంకట మావో మాట్లాడుతూ పార్టీ మండల కమిటీ సభ్యుడుగా ఉన్న భాస్కర్ రెడ్డి గత కొంత కాలం నుంచి క్రమశిక్షణ, పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించాడని, తన పద్ధతిని మార్చుకోవాలని అనేకమార్లు సూచించామని, పద్ధతి మార్చుకోకపోవడంతో పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. ఇప్పటి నుండి పార్టీతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్, పోతిరెడ్డిపల్లి, కడవేరుగు నాయకులు గర్నేపల్లి చెంద్రం, పోను గోటి శ్రీనివాస్‌రెడ్డి, ఆరుట్ల మల్లేశం, మర్యాల సత్తయ్య, బొకురుచిన్న మల్లారెడ్డి, ఎండి.నజీమ్, పిట్టల శ్రీనివాస్, మడికొండ కిష్టయ్య, బోయిని మల్లేశం పాల్గొన్నారు.

మండలంలో భారీ పంటనష్టం



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల వ్యాప్తంగా సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి సుమారు 1410 ఎకరాల వరి పంట నష్టపోయినట్లు మండల వ్యవసాయ అధికారి వసంతరవు మంగళవారం తెలిపారు. నష్టపోయిన పంటలను రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ సశ్రీనివాస్ నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించారు. నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం తరుపున చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మునిగడప పరిధిలో ఎక్కువ నష్టం జరిగినట్లు తెలిపారు . మండల వ్యాప్తంగా 782 మంది రైతులలకు సంబందించిన 1410 ఎకరాలు వరి, మొక్కజొన్న 28 మంది రైతులకు సంబందించి 29 ఎకరాలు, కూరగాయ పంటలు 175 మంది రైతులకు సంబంధించి 159 ఎకరాలు నష్టం జరిగినట్లు అలాగే 22 మంది రైతులకు సంబంధించిన మామిడి తోట 136 ఎకరాలకు నష్టం జరిగినట్లు అంచనా వేశామన్నారు. ఈ నష్టానికి సంబంధించిన వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్ స్థానిక సర్పంచ్ బాల్ లక్ష్మీ ఐలయ్య, బిఎస్ ఆర్ కే ఎస్ జిల్లా అధ్యక్షుడు భిక్షపతి, వ్యవసాయ అధికారులు, స్థానిక నాయకులు భాను, సుధాకర్, స్వామి,నాగయ్య, సత్యం తదితరులు ఉన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులుగా రాజు



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులుగా సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామానికి చెందిన రాజు చారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇందుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు విజయలక్ష్మి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు తనపై నమ్మకంతో అప్పచెప్పిన బాధ్యతకు న్యాయం చేసేలా వ్యవహరిస్తానని అన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడి మృతి



నవతెలంగాణ మిరుదొడ్డి

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. చెరువులో ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులు పడి పాలమాకుల రాహుల్(21) మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ శ్రీధర్ గౌడ్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ఏరియా ఆసుపత్రికి తరలించారు. యువకుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతుల వివరాల నమోదు



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని కూరెళ్ళ, గుండారెడ్డిపల్లి గ్రామాలలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట చేళ్ళను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు మహేష్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, ఏఈవోలు, ఆయా గ్రామాల రైతులు, తదితరులు ఉన్నారు.

అకాల వర్షాలతో జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పలు గ్రామాలలో వరి, ఆయిల్ పామ్ తోటలను మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి, ఉద్యాన అధికారి సౌమ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలు పాలు పోసుకునే దశ నుంచి గింజ గట్టి పడే దశలో ఉన్నాయి. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల వలన కాండం కుళ్ళిపోవడం, గింజ నల్లబడడం జరిగే అవకాశం ఉందన్నారు. రైతు సోదరులు నేలపై ఒరిగిన వరి పంటను పైకి లేపి జడ చుట్లు వేసుకోవాలని సూచించారు. గింజ గట్టి పడే దశలో ఉండే వరిపై 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలి, అనగా 50 గ్రాముల ఉప్పును లీటర్ నీటి కలిపి పిచికారి చేసినట్లయితే గింజ రంగు మారదన్నారు. వరి పూత పాలు పోసుకునే దశలో ఉన్నట్లయితే హెక్సాకొనజోల్ లేదా ప్రాఫికొనజోల్ అనే మందును ఒక గ్రామం లీటర్ నీటి కల్పి పిచికారి చేసుకోవాలి. ఆయిల్ పామ్ తోటలలో నీటి, ఎరువుల యాజమాన్యం చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్, విష్ణు వర్ధన్, రైతులు, తదితరులున్నారు.

అంగన్వాడీలోనే విద్యార్థులకు భవిష్యత్ బాటలు



నవ తెలంగాణ రాయపోల్

అంగన్వాడీ కేంద్రంలోనే చిన్నారి విద్యార్థులకు భవిష్యత్ బాటలు వేయడం జరుగుతుందని అంగన్వాడీ టీచర్లు రేణుక, లావణ్య, యాదమ్మ అన్నారు. మంగళవారం అంగన్వాడీ కేంద్రంలో పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొని పిల్లలు చేత చేయించిన కార్యక్రమాలను తిలకించడం జరిగింది. ప్రగతి రికార్డులు అందించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి పిల్లల తల్లిదండ్రులకు తెలుపుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలియపరచడం జరిగింది. ఇక్కడ నేర్చుకున్న విషయాలు పిల్లలకు ఎంతగానో పాఠశాలకు వెళ్లిన తర్వాత ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలియపరిచారు. ఆటపాటలతో అందించిన విద్యను పిల్లలు ఎంతగానో ఉపయోగకరంగా ఉండేలా ఉంటాయని తెలియపరుస్తూ ప్రభుత్వం అందించి అన్ని కార్యక్రమాల్లో ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చూస్తామని తెలియపరిచారు. అంగన్వాడి టీచర్లు రేణుక, లావణ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సంగారెడ్డి
బుధవారం26 ఏప్రిల్ 2023



అదృశ్యమైన వ్యక్తి.. మృతి

నవతెలంగాణ-జోగిపేట

వారం రోజుల క్రితం అదృశ్యమైన దుర్గయ్య.. మృతి చెందినట్టుగా పోలీసులు గుర్తించారు. జోగిపేట ఎస్సై సౌమ్యా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. అందోల్ మండల పరిధిలోని నేరేడు గుంట మధిర గ్రామమైన మక్తగూడెం గ్రామానికి చెందిన కోడూరు శంకర్, గొంగ్లురు దుర్గయ్య(40) ఈనెల 20న వారి పంట పొలాల్లో పత్తి కట్టే తీసివేసి, ట్రాక్టర్ ద్వారా దున్నేందుకు ఇద్దరు కలిసి వెళ్లారు. అదేరోజు మధ్యాహ్నం పక్క గ్రామమైన తలెల్మకు వెళ్లి కల్లు సేవించారు. మళ్లీ పొలంలోకి వచ్చి పనులు చేస్తుండగా.. డ్రైవింగ్ చేస్తున్న శంకర్ పక్కనే కూర్చున్న దుర్గయ్య ఆకస్మాత్తుగా కింద పడ్డాడు. దీంతో దుర్గయ్య మీది నుంచి ట్రాక్టర్ పోవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. శంకర్‌కు ఏం చేయాలో తెలియక.. శవాన్ని పక్కనే ఉన్న మిద్దెల రామ్‌రెడ్డి జొన్న పంటలో పడేసి ఏమి తెలియకుండా గ్రామంలోకి వెళ్లిపోయాడు. మృతుడి కుటుంబ సభ్యులు దుర్గయ్య కోసం ఎంత వెతికిన దొరకకపోవడంతో ఈనెల 23న జోగిపేట పోలీస్ స్టేషన్లో మృతుడి భార్య శ్యామల ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తులో భాగంగా శంకర్‌ను పట్టుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దీంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు ఎస్సై తెలిపారు.

ఆవిర్భావ వేడుకలకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



పటాన్‌చెరు పట్టణంలోనీ జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలకు బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు వి.హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, రాధా, చంద్రయ్య, మున్సిపల్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమణయ్య, నరేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, రాజ్ గోపాల్ (బొల్లారం మున్సిపల్ పార్టీ ఉపాధ్యక్షులు), చంద్రారెడ్డి, చక్రపాణి (బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ బి.సి. సెల్ అధ్యక్షులు), దిననాథ్ , రమేష్, ఉద్యనంద్, వెంకటయ్య, నరేందర్, చిన్నా, దిలీప్, రాజ్ శేఖర్, శైలేష్, నవీన్, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గీతంలో వార్షిక న్యూస్‌టర్ 'ప్రమోషన్' ఆవిష్కరణ

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ లోని మార్కెటింగ్ క్లబ్ మంగళవారం వార్షిక న్యూస్లెటర్ 'ప్రమోషన్' (అన్వేషించు, నేర్చుకో, ఎదుగు)ను ప్రారంభించింది. బీ-స్కూల్ అధిపతి ప్రొఫెసర్ వినయ్ కుమార్ అప్పరాజు ఈ న్యూస్‌టర్‌ను ఆవిష్కరించారు. ఆయనతో పాటు ప్రొఫెసర్ కరుణాకర్.బి, ప్రొఫెసర్ దేవీప్రసాద్, ప్రొఫెసర్ పినాకపాణి పేరి, డాక్టర్ నేనురాజు సుధ తదితరులు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రమోషన్ కమిటీని ప్రకటించారు. ఈ వార్షిక న్యూస్లెటర్‌ను వెలువరించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని ప్రొఫెసర్ వినయ్ కుమార్ అభినందించారు. కొత్త బృందం మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. మార్కెటింగ్ క్లబ్ హెడ్ (2021-23 బ్యాచ్) శ్రీవాణి తమ రెండేళ్ల ప్రయాణాన్ని వివరించారు. ప్రమోషన్ నూతన అధిపతి శివాంజలి శివకుమార్ మాట్లాడుతూ, తమ ప్రాథమిక లక్ష్యం సహకా రం, ఆవిష్కరణ, శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందించడమని చెప్పారు. అలాగే తమ భవిష్యత్తు ప్రణాళికను వివరించారు.ఈ సందర్భంగా ప్రదర్శించిన రెండు వీడియోలు (సీనియర్ల సంతోషకరమైన ప్రయాణం, న్యూస్లెటర్ ఆవిష్కరణలో జూనియర్ల కృషి) అందరి మన్ననలను చూరగొన్నాయి. ఈ కార్యక్రమంలో బీ-స్కూల్ కు చెందిన పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీకి బయలుదేరిన మండల నాయకులు



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డి పల్లి చౌరస్తాలో గల పీఆర్ఎస్ గార్డెన్‌లో మంగళవారం జరిగిన ప్లీనరీ సమావేశానికి మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు,భారీ ఎత్తున బయలు దేరి వెళ్లారు. అంతకుముందు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగురవేశారు.

ఘనంగా భావనా ఋషి జయంతి వేడుకలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భావనా ఋషి జయంతి వేడుకలను మంగళ వారం ఘనంగా జహీరాబాద్‌లో గల మార్కండేశ్వర దేవాలయంలో పండాల మార్కండేశ్వర దంపతులతో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘం జహీరాబాద్ అధ్యక్షులు గడ్డం జనార్దన్ మాట్లాడుతూ.. పద్మశాలీలు నేడు అగ్గిపెట్టెలో బంగారు, వెండితో వస్త్రాలు తయారు చేయుట గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కర్దాస్ మనోహర్ ,కోశాధికారి గడ్డం నాందేవ్, ఉపాధ్యక్షులు కానుకుంట్ల నర్సింలు ,ఒగ్గు విట్టల్, సహాయ కార్యదర్శి సుధీర్, కార్యవర్గ సభ్యులు దోమల పండరి, సగ్గం శ్రీనివాస్, గుంజేటి విజయ కుమార్, మరెల్లీ వెంకటయ్య, గుండ్ల మల్లయ్య, ఎన్నం ప్రకాష్, కొండ శివరాజ్ ,సగ్గంవిట్టల్, మేనేజర్ నీలి రాజేష్, దైవంశెట్టి పండరి తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపాలిటీలో సువార్త ఉజ్జీవ సభలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీ చర్చి బస్తీలోని పెనుయేలు ప్రార్థన మందిరంలో పాస్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో యేసుక్రీస్తు సువార్త ఉజ్జీవ సభలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి సభ్యులు ఆయన్ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. పరలోక ప్రభువైన యేసుక్రీస్తు ఉజ్జీవ సభలను భారీ స్థాయిలో నిర్వహించిన చర్చి సభ్యులకు అభినందనలు తెలిపారు. సభలో దైవ కుమారుడి ఆశీస్సుల కోసం కూడికైనా ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. చర్చి అభివృద్ధికి, క్రైస్తవ సోదర సోదరీమణుల సంక్షేమానికి ఎల్లపుడు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శ్రీను, బొల్లారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్, డాక్టర్ రవికుమార్, పాస్టర్లు మాణిక్యం, చలపతి, మణిపాల్, ఇమ్మనుఎల్, మరియదాస్, సుమన్, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ వార్డుమెంబర్ మృతి



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్‌టౌన్ ఇంద్రనగర్‌కు చెందిన మాజీ వార్డు మెంబర్ ఆర్.లక్ష్మణ్ మంగళవారం ఉదయం 4 గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు. కాగా కురు మ సంఘం జిల్లా అధ్యక్షులు గోవింద్ యాదవ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మున్వర్, సురేష్, పండరి రెడ్డి తదితరులు లక్ష్మణ్ మృతదేహానికి పూలమాల లేసి నివాళులర్పించారు.

ట్రావెల్ బస్సు ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-జహీరాబాద్



బైక్‌పై వెళ్తున్న ఓ యువకుడిని టూరిస్ట్ బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. జహీరాబాద్ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. దిగ్వాల్‌కు చెందిన బేగరి రవి(32) టీఎస్15ఈవై5784 నెంబర్ గల తన బైక్‌పై సోమవారం సాయంత్రం జహీరాబాద్ వైపు నుండి దిగ్వాల్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో హుగ్గేలి ఎక్స్ రోడ్డు వద్ద ఏపీ39 డబ్ల్యూ2261 అనే నెంబర్ గల ట్రావెల్ బస్సు అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన రవిని జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతడూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని భార్య బేగరి కాజల్ ఫిర్యాదు మేరకు జహీరాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


భారీవర్షం.. నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు



నవతెలంగాణ-కోహిర్

మంగళవారం సాయంత్రం మండలంలో భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి బిలాల్పూర్ నుంచి తాండూర్ రోడ్డులో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులుపడ్డారు. విద్యుత్ స్తంభాలతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ సహాకిందపడడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ మేడిపల్లి మురళి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి గ్రామ సంక్షేమం కాంగ్రెస్‌ను వీడినట్టు మురళి తెలిపారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ పథకావిష్కరణ కార్యక్రమంలో భాగంగా పటాన్చెరువు జీఎంఆర్ కన్వర్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ కండువా వేసి మురళిని పార్టీలోకి ఆహ్వానించారు.

రేపు మైనార్టీ రుణాల గుర్తింపు మేళా

నవతెలంగాణ-జహీరాబాద్

రేపు(గురువారం) ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మైనారిటీ రుణ మేళ గుర్తింపు శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరూ తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఈ శిబిరానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

వాడ వాడలా బీఆర్ఎస్ జెండావిష్కరణ


రామచంద్రాపురం


జహీరాబాద్


సదాశివపేట


సదాశివపేట


సదాశివపేట


వట్‌పల్లి


ఝరాసంగం


న్యాల్కల్

నవతెలంగాణ- రామచంద్రాపురం

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా మంగళ వారం గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ తల్లికి పూలమాలు వేసి నివాళ్లర్పించారు.పలు చోట్ల స్వీట్లు పంచుకుని సంబురాలు జరిపారు.

రామచంద్రాపురం, భారతినగర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నాయకులు వాడవాడలా చేపట్టారు. రామచంద్రపురం డివిజన్లోని బాలవిహార్ పార్క్ మరియు రైల్వే ట్రాక్ వద్ద కార్పొరేటర్ పుష్ప నాగేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. భారతి నగర్ డివిజన్లోని ఎల్ఐజి బస్ స్టాప్, బొంబాయి కాలనీలో కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో చైర్మన్ లలితా సోమిరెడ్డి బిఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో చేపట్టని సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో మెజార్టీ సీట్లు సాధించడం తథ్యమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరులోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పయనమయ్యారు.

జహీరాబాద్ : నియోజకవర్గంలోని పలు గ్రామాలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, వార్డుల్లో వార్డు అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, చైర్మెన్లు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జహీరాబాద్ పట్టణం 14వ వార్డులో సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు నరేష్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పులిమామిడి రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఓ పార్టీ అవసరమని చెప్పి సీఎం కేసీఆర్ 2001లో బీఆర్ఎస్‌ను స్థాపించారన్నారు. కాగా పార్టీ ఏర్పడి 22 ఏండ్లు గడిచి 23వ ఏటా అడుగు పెట్టబోతున్న సందర్భంగా.. వాడవాడలా జెండా ఆవిష్క రణలు చేపడుతున్నారన్నారు. కాగా స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. మూడోసారి కూడా ప్రజలు కేసీఆర్‌కే పట్టం గడుతారన్నారు.

సదాశివపేట పట్టణంలోని 16వ వార్డులో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. 13వ వార్డులో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం జెండాను ఆవిష్కరించారు. 18వ వార్డులో బిట్ల ప్రేమ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు.

ఝరాసంగం : మండలంలోని ఏల్గోయి, బర్దిపూర్, పొట్టిపల్లి,కొల్లూరు, చిలేపల్లి, సిద్దపూర్, వనంపల్లి తదితర గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయలు కొట్టారు. అనంతరం జెండాను ఎగరవేసి జై తెలంగాణ... కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి.. వర్ధిల్లాలి అంటూ నినాదించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజీజ్ నాయకులు మాట్లాడుతూ.. రోజురోజుకూ బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతున్నదన్నారు. ఒకరికొకరు స్వీట్లను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, ఝరాసంగం సొసైటీ చైర్మెన్ గౌసొద్దీన్, ఉప సర్పంచ్ సునీత రమేష్, నాయకులు గోపాల్, నారాయణ,ప్రభు,మహబూబ్, ఖయుం పాల్గొన్నారు.

మనూర్ : మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

న్యాల్కల్ : మండల పరిధిలోని న్యాల్‌కల్, రేజింతల్, హద్నూర్, డప్పుర్, మిర్జాపూర్ (బి), గంగ్వార్, బసంతపూర్, న్యామతబాద్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగురవేశారు. కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదలు చేశారు. ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి హద్నూర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ గెలుపే ఖాయమన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు రవి కుమార్, హద్నూర్‌లో వీరమని రాజ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్, ఆసిఫ్, కుతుబుద్దీన్, షఫీయొద్దీన్, ఇమ్రాన్, పోతుల వినోద్ కుమార్, సంజుయు, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌డెస్క్ : వట్‌పల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో పార్టీ ఐక్యత కోసం కార్యకర్తలను కలుపుకొని జెండా ఆవిష్కరణలను ఘనంగా నిర్వహించేందుకు ఆదేశి ంచినప్పటికీ.. పలు గ్రామాల్లో నాయకుల పోకడలతో కార్య కంతలు అంటిముట్టనట్టుగానే వ్యవహరించారు. జెండా ఆవిష్కరణలకు దూరంగా ఉండిపోయారు. కాగా మరోవైపు నియోజకవర్గస్థాయిలో నిర్వహించ తలపెట్టిన సమ్మేళనానికి గ్రామం నుండి ఒకరిద్దరు తప్ప.. వెళ్లేందుకు ఆసక్తి కనపరచడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న కొలది కార్యకర్తలు ఐక్యతకు అధిష్టాన నాయకత్వం చేస్తున్న ప్రయత్నాలు విఫలం కాక తప్పదని పలువురు అంటున్నారు.

కండ్లకు గంతలు కట్టుకుని నిరసన


నారాయణఖేడ్


సంగారెడ్డి


జోగిపేట


న్యాల్‌కల్


గుమ్మడిదల


ఝరాసంగం

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మంగళవారం కండ్లకు గుంతలు కట్టుకుని వారు నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరసన ఆపబోమని తేల్చి చెప్పారు.

ఖేడ్‌లో జరుగుతున్న ఐకేపీ వీవోఏల సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొని మాట్లాడారు. వీవోఏలు 20 ఏండ్ల నుంచి పనిచేస్తున్నా.. కనీస వేతనం సౌకర్యాలు ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వారిని వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26000 ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించే వరకు ఈ పోరాటం ఆగదని.. మరో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీఐటీయూ నాయకులు చిరంజీవి, వీవోఏలా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నగేష్, యూనియన్ జిల్లా నాయకులు ముస్తఫా, మల్లయ్య, లక్ష్మారెడ్డి, వీవోఏల తాలూకా అధ్యక్షుడు హనుమారెడ్డి, వీవోఏల సంఘం అధ్యక్షుడు ఏసు, కృష్ణ, సత్తయ్య అంజన్న పాల్గొన్నారు.

సంగారెడ్డి : నిరవధిక సమ్మెలో భాగంగా సంగారెడ్డిలోని ఐకేపీ వీవోఏలు కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఐకెపి విఓఏల జిల్లా కమిటీ సభ్యురాలు అనిత మాట్లాడుతూ.. ఐకెపి విఓఏల ను సెల్ఫ్ ఉద్యోగుల గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విఓఏల పైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉందని ఎస్ హెచ్ జిల్లాకు వీఎల్ఆర్ అభయ హస్తం డబ్బులు చెల్లించాలన్నారు. అర్హులైన విఓఏల ను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న, అన్వర్, అనిత, సుమలత, కవిత, భాగ్యలక్ష్మి, యమునా, అశోక్, జాఫర్, కాంతమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల కేంద్రంలో వీవోఏలు కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు మాధవి మాట్లాడుతూ.. చాలీ చాలనీ వేతనాలతో కుటుంబ పోషణ కష్టంగా మారుతున్నదని.. తమకు కనీస వేతనాన్ని అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వినయ, ట్రెజరర్ విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఏం కల్పన, సహాయ కార్యదర్శి బి.లక్ష్మి, సభ్యులు మాధవి, వెంకటేష్, అరుంధతి, అరుణ, అమృత, లక్ష్మి, నాజియా, స్వప్న నాగమణి, వెంకటలక్ష్మి, భవాని, బుచ్చమ్మ, ఆర్ స్వప్న, రేఖ, మమత, సునంద, ఏ.స్వప్న, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండలంలోని తహసిల్దార్ కార్యాలయావరణలో నల్ల రిబ్బన్లతో కండ్లకు గంతలు కట్టుకొని వీవోఏలు నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ నిరసనలో మహమ్మద్, సిరాజుద్దీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ 9వ రోజూ వీవోఏలు నిరసన తెలిపారు. మాసానిపల్లి ఎంపిటిసి చిన్న జనార్దన్, జోగుపేట ఆశా కార్యకర్తలు సమ్మెకు మద్దతు ప్రకటించి దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల జిల్లా కోశాధికారి మల్లన్న, వీఓఏలు ఆంజ నేయులు, వాసవి, విజయ, అశోక్, స్వప్న, సునీత, సువర్ణ, లక్ష్మి ,కవిత, అనిత, రేణుక, మానస, భాగయ్య,, పోచయ్య,, సంజీవ్, ఫహీం, లాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట 9వ రోజు వీవోఏలు కండ్లకు గుంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమ్మెలో వీఓఏలు అధ్యక్షుడు నాగేందర్, నాగరాణి, రజినీకాంత్ తదితరులు ఉన్నారు.




ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చేసిన మాటలు నీటి మూటలుగానే మిగిలాయని హెచ్-82 యూనియన్ పటాన్‌చెరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రఘు. మౌలాన లు ఆరోపించారు. విద్యుత్తు ఆర్టిజన్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నుంచి సమ్మెబాట పట్టారు. పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. రాష్ట్రంలో 23 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పినప్పటికీ.. నేటికీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. బ్రిటిష్ స్టాండింగ్ ఆర్డర్లు ఇచ్చి పని చేపిస్తున్నారని విమర్శించారు. యాజ మాన్యం ఎలాంటి చట్టపరమైన బెనిఫిట్స్ లేకుండానే విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం తుంగలో తొక్కిందన్నారు. ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్లు రద్దుచేసి ఏపీ ఎస్ఈబి రూల్స్ ను అమలు చేయాలని.. విద్యా అర్హతను బట్టి కార్మికులకు రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా కన్వర్షన్, వైద్య సదుపాయాలు అందజేయాలని డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధన కోసం రాష్ట్ర నాయకులు పోరాడితే పోలీసుల తో అరెస్ట్ చేయించడం దారుణమన్నారు. తమ హక్కుల కోసం చేస్తున్న సమ్మెకు యూనియన్లకు అతీతంగా అందరు తమ మద్దతు తెలుపుతున్నారన్నారు. యజమాన్యం దిగివచ్చి చర్చలకు పిలిచే వరకు సమ్మె విరమించేది లేదని తెగేసి చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యుత్తు కార్మికులు సాయి గౌడ్, శ్రీశైల,మోహన్,రాజు నవీన్ చారి, విరేశ్ నాగేందర్ ,సురేందర్ రెడ్డి,శివ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్ సహకారంతో సెల్‌ఫోన్ల రికవరీ

నవతెలంగాణ-సంగారెడ్డి




పోయిన మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్) సహకారంతో రికవరీ చేసి.. జిల్లా ఎస్పీ ఎం.రమణకుమార్ మంగళవారం రోజున బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖా ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సీఈఐఆర్ ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నదన్నారు. ఈ వెబ్ సైట్‌లో లాగిన్ అయి రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ చేయడం ద్వారా ఆ మొబైల్ పని చేయదని, ఎలాంటి సిమ్ వేసిన వెంటనే అలర్ట్ రావడం జరుగుతుందని తద్వారా పోయిన మొబైల్ గుర్తించడం సులబమౌతుందన్నారు. సంగారెడ్డికి చెందిన చింతల నిఖిల్ గత సంవత్సరం ఆగస్టు నెలలో తన మొబైల్‌ను బైపాస్ రోడ్డులో పోగొట్టుకున్నాడు. అయితే అతను సీఈఐఆర్ వెబ్సైట్ గురించి తెలుసుకొని.. తన మొబైల్‌ను బ్లాక్ చేసి పోలీస్ స్టేషన్లో సమా చారం అందించగా.. వారం రోజుల వ్యవధిలోనే ఆ ఫోను రికవరీ చేసి బాధితుడికి అందించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగి అయిన డి.బసవరాజ్ మార్చి నెలలో తన పోగొట్టు కోగా.. సీఈఐఆర్ వెబ్సైట్‌లో వివరాలు పొందుపరిచి.. పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వగా అతని ఫోన్ రికవరీ చేసి అందించారు. సంగారెడ్డిలోని విజయనగర్ కాలనీ చెందిన ఓ ప్రయివేటు ఉద్యోగి మోహన్ నాయక్ గత సంవత్సరం నవంబర్ నెలలో మొబైల్ ఫోన్ పోగొట్టుకొని.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను బ్లాక్ చేసి పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించగా ఆ ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అందించారు. కోహిర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పెద్దదొడ్డి రాహుల్ మార్చి నెలలో తన మొబైల్ ఫోన్‌ను రంజోల్ గ్రామంలో పోగొట్టుకోగా.. పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆ ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అందించారు. గుమ్మడిదల మండలం నాగిరెడ్డిగూడానికి పాల వ్యాపారి చెందిన భానూరి మల్లేశం ఏప్రిల్ 3న తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకొని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బ్లాక్ చేసి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించగా.. అట్టి ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అందజేశారు. వారం రోజుల వ్యవధిలోనే సుమారు 10 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని.. కాబట్టి ప్రజలు ఈ సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

'ఇంపెటస్ ఎడ్యుకేషన్'లో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం

- బైపీసి, ఎంపీసీ విద్యార్థులకు నీట్, ఎంసెట్ ప్రత్యేక కోచింగ్
- జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం, బాచుపల్లి, మల్లంపేట ప్రాంతాల్లో పదో తరగతి పాసైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులు కోరిక మేరకు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు.. జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరుగు తున్నాయని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఇంపెటస్ ఎడ్యుకేషన్ వారి సౌజన్యంతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్మీడియట్ లో బైపీసి, ఎంపీసీ,ఎంఈసి కోర్సులలో నీట్, ఎంసెట్ ప్రత్యేక కోచింగ్ ఇవ్వను న్నట్టు చెప్పారు. కాబట్టి విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని.. అతి తక్కువ ఫీజులతో, నిష్ణాతులైన అధ్యాపకులచే భోధన ఉంటుందన్నారు. అడ్మిషన్లు జరుగు తున్నాయన్నారు. ఇక్కడ టెన్త్ పాస్ అయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ కోసం చాలా దూరంగా నగరానికి వెళ్లాల్సి వస్తోందని.. ఇది వ్యయంతో కూడుకున్నదన్నారు. కానీ బొల్లారం, బాచుపల్లి, మల్లంపేటలకు అతి సమీపంలో ఉన్న జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉన్నాయన్నారు. అడ్మిషన్లు వివరాలకు జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్, ప్లాట్ నెంబర్ : 41&44గా, ఎస్‌రిచ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఐడిఏ బొల్లా రం, బాచుపల్లి, హైదరాబాద్ 502325, W:WWW.joyinternationalschool.com, e:admin@joyinternationalschool.com, ఫోన్ నెంబర్ 7799974263లో కూడా సంప్రదించవచ్చు అన్నారు.



కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించాలి

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి
సీఐటీయూ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించాలని, మేడే వారోత్సవాలు జయప్రదం చేయాలని సీఐటీయూ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య తెలిపారు. ములుగు మండల కేంద్రంలో సీఐటీయూ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతోందన్నారు. కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కోడ్లు రూపొందించిందన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టాల్సిన కేంద్రం మరింత పెంచే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదానీలకు కట్టబెడుతూ ప్రజలపై భారం మోపుతోందన్నారు. ప్రజలు, కార్మికుల మధ్య చీలిక వచ్చే విధంగా విద్వేషాలు రెచ్చగొడుతూ కాలం వెళ్లదీస్తోందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థల్ని రక్షించుకోవాలన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. మే 1 నుండి 7 వరకు కార్మికవాడల్లో గ్రామాల్లో వారోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు దశరథ్ నగేష్ గణేష్ కిషన్ కనకరాజ్ బిక్షపతి నర్సింలు యాదగిరి పోశయ్య పాల్గొన్నారు

ముస్లిం రిజర్వేషన్లపై అమిత్ షా వ్యాఖ్యలపై ఖండన



నవతెలంగాణ-నంగునూరు

చేవెళ్లలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో ముస్లిం రిజర్వేషన్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాపై టీఎస్ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ మాదిగ మండిపడ్డారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారతీయ సంస్కృతిలో ముస్లింలు ఒక భాగమని అందులో సామాజికంగా వెనకబడిన వారికి ముందు చూపుతో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ కల్పించి వారి హక్కులను మనుగడను కాపాడారని తెలిపారు. మత రాజకీయాలకు మారుపేరుగా ఉన్న బీజేపీ ప్రభుత్వం హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెట్టే వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ ప్రయోజనం పొంది అధికారంలోకి రావాలని చూస్తుందని తెలిపారు. మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసే కుట్రలో రిజర్వేషన్లపై పడ్డారని ఆరోపించారు. ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్లని తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తొలగిస్తామని అంటారని పేర్కొన్నారు. మా హక్కుల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కేంద్ర హోం మంత్రి హోదాలో ఉండి లౌకిక భారతదేశంలో ప్రజాస్వామ్య విధానాన్ని అపహాస్యం చేసే విధంగా మాట్లాడిన అమిత్ షా ముస్లింలకు, భారతీయ సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, దేవులపల్లి నాగరాజు, కందికట్ల కిషన్, కొంకటి బాబు, కందికట్ల సామిల్, గండిపల్లి సంతు, నాగిళ్ల రవీందర్, దమ్మ గళ్ళ బిక్షపతి, దేవులపల్లి నితిన్, తదితరులు పాల్గొన్నారు.

గౌరవెల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం



నవతెలంగాణ-అక్కన్నపేట : అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో సర్పంచ్ భైరగోని పుష్పలీల, వైస్ ఎంపీపీ మజ్జిగ మొగిలి ఆధ్వర్యంలో మంగళవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది కాకుండా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్ముల భాస్కర్, ఏఈఓ శ్రీలత, సింగిల్ విండో డైరెక్టర్ బుర్ర ప్రభాకర్, వార్డు సభ్యులు వీరాచారి, హమాలి సంఘం సభ్యులు, రైతులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండాయే

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



దేశం గర్వించే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి పథంలో నడుపుతున్నారని, వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండాయేనని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు చూసి పక్క రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని చెప్పారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని రజినీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మెదక్ పార్లమెంటు సభ్యుడు,బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ప్రతినిధుల సభ నిర్వహించారు.అంతకుముందుగా తెలంగాణ తల్లి,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ప్లీనరీ సభలో ఎంపి మాట్లాడారు.దుబ్బాక ప్రజలు చైతన్యం కలిగిన వారని,మొదటి నుంచి బిఆర్ఎస్ అడ్డ దుబ్బాక గడ్డ అనే విధంగా కెసిఆర్ తో కలిసి పనిచేశామని గుర్తు చేశారు.ఈ సభకు వచ్చిన కార్యకర్తల ఉత్సాహం చూస్తే గెలుపు ఖాయమైందన్నారు.ఉప ఎన్నికల్లో దుబ్బాక ప్రజలు రఘునందన్ రావును నమ్మి మోసపోయారని,మాయమాటలు చెప్పి మోసం చేసిన రఘునందన్ ను ఇక నమ్మవద్దన్నారు.రానున్న రోజుల్లో దేశంలో అధికారంలోకి వస్తే తెలంగాణ తరహా అభివృద్ధి జరుగుతుందన్నారు.రాష్ట్రంలో, నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరే వరకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అభ్యర్థించారు.దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులెవరికీ ఏ ఆపద వచ్చినా తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ కుటుంబ సభ్యులుగా పని చేద్దామన్నారు.సీఎం కెసిఆర్ ఏ రాష్ట్రంలో మీటింగు పెట్టినా ఫుల్ సక్సెస్ అవుతుందని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కూడా దేశంలో సక్సెస్ అవుతుందని ఆకాంక్షించారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో,నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరే వరకు పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు.అనంతరం ప్లీనరీ తీర్మానాలు ప్రవేశ పెట్టారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,ఏఎం సి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,పి ఏ సి ఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాజమౌళి,మామిడి మోహన్ రెడ్డి,కోమటిరెడ్డి వేంకట నరసింహారెడ్డి,సోలిపేట సతీశ్ రెడ్డి,రణం శ్రీనివాస్ గౌడ్, ఆత్మా కమిటీ చైర్మన్ నమిలే భాస్కరా చారి పాల్గొన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్

జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ రాయపోల్



నేటి బాలలు రేపటి పౌరులని, పాఠశాల తరగతి గదిలోని దేశ భవిష్యత్ నిర్మాణం అవుతుందని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం రాయపోల్ మండలం రామ్ సాగర్ హరిజనవాడ మండల పరిషత్ పాఠశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుడుం శివలింగం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నర్సవ్వ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, గ్రామ సర్పంచ్ రామొల్ల స్వామి హాజరయ్యారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యార్థులందరూ లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎందరో మహానుభావులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారేనని గుర్తు చేశారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. చిన్న పాఠశాలలో ఇంత ఘనంగా ప్రథమ వార్షికోత్స వేడుకలు నిర్వహించడం గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివలింగంను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మన్నే గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, ఉప సర్పంచ్ కిష్టయ్య,ముంగిస్ పల్లి ప్రధానోపాధ్యాయులు రవి, రామ్ సాగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, బద్రిరాజు, కనకరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు ఆవు, గేదె మృతి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలో నిన్న రాత్రి కురిసిన వర్షానికి వేర్వేరు గ్రామాల్లో పిడుగుపాటుకు ఆవు, పాడి గేదె మృతి చెందాయని ఆయా గ్రామాల సర్పంచులు వెల్లడించారు. సోమవారం రాత్రి నంగునూరు మండలంలో కురిసిన వర్షానికి జేపీ తండా చెందిన పిట్టల బాలయ్య, ఖానాపూర్ గ్రామానికి చింతల బిక్షపతి చెందిన పాడి గేదె పిడుగు పాటుకు చనిపోయినట్లు బాధితులు తెలిపారు. ఒక్కొక్క దానికి డెబ్బై వేల వరకు నష్టపోయినట్లు వివరించారు. ప్రభుత్వం బాధిత రైతు కుటుంబాలను ఆదుకోవాలని ఆయా గ్రామాల సర్పంచులు బిక్షపతి నాయక్, అయిలేని సత్తవ్వ తెలిపారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ కల్యాణోత్సవం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిదిలోని మునిగడప గ్రామంలో ఉన్న శ్రీ ముడుపుల ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం నర్సింలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫారెస్టు కార్పొరేషన్ ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ బాలక్ష్మి ఐలయ్య, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్‌తో కలిసి హాజరయ్యారు. శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి కళ్యాణోత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు స్వామి, పిఏసీఎస్ డైరెక్టర్ శ్రీను, బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్, నాయకులు హరిగౌడ్, రవి, భిక్షపతి, నాగయ్య, భక్తులు , గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

గుడికందుల గ్రామంలో ముగిసిన కంటి వెలుగు



నవతెలంగాణ-తొగుట

గుడికందుల గ్రామంలో గత పదిరోజులు కొనసాగిన కంటి వెలుగు శిబిరం మంగళవారంతో ముగిసిందని డాక్టర్ రాధకిషన్ తెలిపారు. బుధవారం నుంచి 4 వ తేదీ వరకు 7 రోజుల పాటు బండారుపల్లి గ్రామంలోని కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారన్నారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌మయి, హెల్త్ సూపర్వైజర్ శ్యామల,అప్తో మెట్రిస్టు సాయి,డాటా ఎంట్రీ ఆప రేటర్ జ్యోతి, ఏఎన్ఎం స్వప్న, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, జ్యోతి, స్వరూప, శ్వేతా, నవీన్, బాల్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

సుడా చైర్మన్ మారేడి రవీందర్ రెడ్డి



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

అకాల వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రావు రుకుల, రాఘవాపూర్, పెద్ద లింగారెడ్డిపల్లి, గ్రామాలలో కురిసిన వడగళ్ల వర్షానికి నష్టపోయినా పంటను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా బాధపడొద్దు అని ఎవరైతే పంట నష్టం జరిగిందో వారు వ్యవసాయ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. వీరితోపాటు ఎంపీపీ శ్రీదేవి చందర్రావు, ఆత్మ కమిటీ చెర్మన్ ప్రభాకర్ వర్మ, సర్పంచ్ కవిత రవీందర్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకిళ్ల మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పరుశురాం రెడ్డి, ఏఈఓ గీత రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు నిధుల మంజూరు పట్ల హర్షం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయం వద్ద నూతనంగా నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి రూ.25 లక్షలు మంజూరవడం హర్షినీయమని దుబ్బాక ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాడబోయిన రాజు అన్నారు. మంగళవారం దుబ్బాకలో వారు మాట్లాడారు. జిల్లా మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల ప్రత్యేక సహకారంతో ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.25 లక్షల ప్రొసీడింగ్ కాపీ వచ్చిందన్నారు. మంత్రి హరీశ్‌రావు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డిలకు, సహకరించిన దమ్మిగారి కనకయ్య,అలీం జగన్, శ్రీనివాస్, సత్తయ్యలకు దుబ్బాక ముదిరాజ్ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సెక్రటరీ దేవుని రాజు, ఉపాధ్యక్షుడు సోమారం రాములు, కోశాధికారి జంగిడి మల్లయ్య, సలహాదారులు పర్స రవీందర్, మాడబోయిన శ్రీకాంత్, చెట్ల మునీందర్ పలువురున్నారు.

చదువుతోనే సమాజంలో ఉన్నత విలువ

- రాంసాగర్ పాఠశాల వార్షికోత్సవంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ రాయపోల్

ప్రతి ఒక్కరూ చదువు కోవాలని చదువు కుంటేనే సమాజంలో ఉన్నతంగా గౌరవించ బడతామని సమాజ మార్పుకి చదివే ఆయుధమని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం రాయపోల్ మండలం రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 వార్షికోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు సత్తయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి,మండల విద్యాధికారిని బండి నర్సవ్వ, గ్రామ సర్పంచ్ కొండారి సంధ్యారాణి గణేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త,లైన్ జి.ఆర్ సూర్య రాజ్,లైన్ రాం పనిదర్ రావు, లైన్ జీ.పరమేశ్వర చారి, లైన్ రాధాకృష్ణన్, సంజయ్ గుప్త, లయన్ పి.విజయ భాస్కర్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు కరీముద్దీన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.శ్రీధర్ రెడ్డి, బసవరాజ్, కిష్టారెడ్డి,భాస్కర్, రామకృష్ణరెడ్డి, చంద్రయ్య, నాగరాజు, కృష్ణ మోహన్ రావు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు రాము, వై. గోవర్ధన్, జి.రాజ్ కుమార్, డి.రాజయ్య,పి. కిషన్, పి.కృష్టారెడ్డి, బి.సావిత్రి, బి.సవిత, బ్రహ్మారెడ్డి, అనీఫ్, సిఆర్పి స్వామి గౌడ్ పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో జాతీయ బాల్య సంరక్షణ దినోత్సవం



నవ తెలంగాణ - దౌల్తాబాద్

జాతీయ బాల్య సంరక్షణ, విద్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లింగరాజు పల్లి, శెరిపల్లి బందారం, తిర్మలాపూర్, దీపాయం పల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులకు, బాలింతలకు అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అవగాహన కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇందుప్రియల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ, ఎంపీటీసీలు నవీన్ కుమార్ దేవేందర్‌లు కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని బాలింతలకు గర్భవతులకు కిశోర బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం అందించే ఆహార పదార్థాల పట్ల నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు ప్రతి ఒక్కరు అంగన్వాడి సూచనలను పాటించాలని వారు గర్భవతులకు బాలింతలకు కిషోర్ బాలికలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పడాల కళ్యాణి, పద్మ, మారగోని అనిత, యశోద తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ చేర్యాల

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రం తోపాటు మండలంలోని గ్రామాలలో బీఆర్ ఎస్ జెండాలను పార్టీ అధ్యక్షులు,ఎంపీపీ, మున్సిపల్ చైర్ పర్సన్, ఏ ఎం సీ వైస్ చైర్మన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పార్టీ జండాలను ఆవి ష్కరించారు. మంగళవారం మండల వ్యాప్తంగా గ్రామల లో,ఆర్ అండ్ ఆర్ కాలనీ గ్రామలతో పాటు బీఆర్‌ఎస్ జండాలను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు పండుగ జరుపుకున్నారు.గుడికందుల పిఏసీఎస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి,కనుగల్ గ్రామంలో మార్కెట్ చైర్మన్ దోమల కొమురయ్య, వెంకట్రావు పేట గ్రామంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షు డు జీడిపల్లి రాంరెడ్డి, గణపూర్ గ్రామంలో రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య,ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లు,డైరెక్టర్ లు తాజా, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, తాజా, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఉప సర్పంచ్‌లు,నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దుబ్బాక బీఆర్‌ఎస్ సమావేశానికి తరలి వెళ్ళారు.



నవతెలంగాణ దుబ్బాక రూరల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతోందని బీఆర్‌ఎస్ పెద్దగుండవెల్లి గ్రామశాఖ అధ్యక్షులు మల్లు గారి ప్రేమ్,సర్పంచ్ రాజి రెడ్డి, గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ జెండాను మల్లుగారి ప్రేమ్ ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలసి దుబ్బాకలో జరిగే ప్లీనరి సమావేశానికి బయలుదేరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్ని సంజీవరెడ్డి, రైతు సమితి అధ్యక్షులు రాఘువ రెడ్డి ,నక్కల బుచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ రవి ,మాజీ అధ్యక్షులు కొండ యాదగిరి, సీనియర్ నాయకులు ప్రకాశం, శ్రీనివాస్, మేర శ్రీనివాస్, యూత్ నాయకులు గుండెల బాబు, బిట్ల పరశురాములు ,రాళ్ల బండి సంపత్ ,గంట అజయ్, గంట మహేష్, గుండెల భాస్కర్, సుధాకర్ తదితరులు ఉన్నారు

నవతెలంగాణ దుబ్బాక రూరల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పద్మనాభునిపల్లి బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ముక్క పల్లి మహేందర్, సర్పంచ్ కె. పర్శారాములు, గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ జెండాను బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మహేందర్ ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం దుబ్బాకలో జరిగే ప్లీనరి సమావేశానికి బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి బయలుదేరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు స్వామి, ఉప సర్పంచ్ మీస మల్లయ్య, ముక్కపల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రుద్రారం లింగం, వార్డ్ మెంబర్ విజయభాస్కర్, మండల పరమేష్, వేముల శ్రీనివాస్, రవీందర్, రమేష్, నర్సింలు, ఖజాపాషా ఉన్నారు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని3, 4 వ వార్డ్ లో మంగళ వారం బిఆర్‌ఎస్ పార్టీ పిలుపు మేరకు స్థానిక కౌన్సిలర్స్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చన శివ కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కదుల్లా ఎల్లేషం, శ్రీరాం మల్లేశం,కుమార్,భిక్షపతి, భూమిని మల్లేశం, క్యాసరం కృష్ణ, మల్లేశం, తుమ్మ శ్రీనివాస్, పంబాల శ్రీనివాస్, ఎల్లం, అంజద్, ఎజాస్, ముఖేష్, నిర్మల్, మహేందర్, స్వామి, గుండు శేఖర్, లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులు ఆదుకుంటాం

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతుతోపాటు కౌలు రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రడ్డి తెలిపారు.సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని రాంపురం, ఆకునూరు, కొత్త దొమ్మాట,ముస్త్యాల గ్రామాల రైతుల వరి,మామిడి పంటలను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో చేర్యాల, మద్దూరు ఎంపీపీలు ఉల్లంపల్లి కరుణాకర్, బద్దిపడగ కృష్ణారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి,బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి,సర్పంచ్ లు చీపురు రేఖ,దినేష్, బిక్షపతి, ఎంపీటీసీ సుధారాణి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత, బాధిత రైతులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ప్రజాప్రతినిధులు.



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన రెండో విడత కంటి వెలుగు సీబీరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. మంగళవారం గుడికందుల గ్రామంలో సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ దూలం బైరాగౌడ్ తో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని పరి శీలించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు బాలరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

30న శ్రీసరస్వతి విద్యా మందిర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవ తెలంగాణ- గజ్వేల్

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సరస్వతి విద్యా మందిర్ అధ్యక్షురాలు డాక్టర్ రాళ్ల బండి పద్మాజ్యోతి అన్నారు. శ్రీ సరస్వతీ విద్యా మందిర్, గజ్వేల్ పాఠశాల వారి అధ్వర్యంలో ఏప్రిల్ 30 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని పాఠశాల మానేజ్ మెంట్ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళ వారం వారు మాట్లాడుతూ ఈ శిబిరం లో అన్ని రకాల జబ్బులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఔషధాలు. బ్లడ్ ప్రెషర్, మధుమేహం, హీమోగ్లోబిన్, ఎముకల పటిష్టతకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఉపాధ్యక్షుడు డా.మీల శ్రీధర్, కార్యదర్శి డా. మంద సాయినాథ్ రెడ్డి, సభ్యులు డా.ఆకుల నరేశ్ బాబు, దొంతి రమేష్, సంజయ్ కుమార్ గుప్త, మల్లం శాంతమ్ పాల్గొన్నారు.

మూడోసారి అధికారం మాదే

నవ తెలంగాణ- దౌల్తాబాద్ : దుబ్బాక ఆత్మీయ సమ్మేళనకు బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం తరలి వెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, పట్టణ అధ్యక్షుడు ఉమ్మడి నరసింహారెడ్డి, గణేష్, టైలర్ రమేష్ నరేష్ పబ్బా అశోక్ తోపాటు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేపట్టాలి



నవతెలంగాణ-బెజ్జంకి

కొనుగోల్ల కేంద్రాల ప్రారంభంలో చూపిన ఆర్భాటం.. వరిధాన్యం కొనుగోల్లలో లేదని అధికారులు మొద్దునిద్రను వీడీ కొనుగోళ్ల చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లాధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు గుండారం గ్రామంలో ఐకేపీ అద్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కవ్వంపల్లి సత్యనారాయణ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులతో కలస సందర్శించి పరిశీలించారు. శ్రవణ్,డీవీ రావు,ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ మిరు దొడ్డి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని గ్రామ యువకులు పరామర్శించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామంలో ఏదునూరి మహేష్ యొక్క కుటుంబాని పరామర్శించి ఆర్థిక సాయం 6000 రూపాయలు అందించారు. ఆయన వెంట.యాదవ సంఘం అధ్యక్షులు గురక బాలయ్య. గ్రామ ఉపసర్పంచ్ పరుశరాములు. కాచమైన పెద్ద ఎల్లం .కాచమైన చిన్ని ఎల్లం .గురక పెద్ద బాలయ్య .గురక చిన్న కనకయ్య .గురక నాగరాజు .గురక కనకయ్య, కాశమైన సాయికుమార్ .గురక భూమయ్య పాల్గొన్నారు

అంబలి ఆరోగ్యానికి మేలు

- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావ్

నవతెలంగాణ దుబ్బాక రూరల్ : అంబలి ఆరోగ్యానికి మేలు చేస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావ్ అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం పోతారం గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కేంద్రాన్ని దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులకు అంబలిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా అంబలి ఆరోగ్యానికి మేలని, అందులోనే పోషకాహారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ అంబలిని రోజువారీ ఆహారంగా తీసుకుంటే ఆరోగ్య రీత్యా ప్రయోజనాలు పొందుతారని సూచించారు.అంతక ముందు మంచి మనసుతో గ్రామస్తులకు అంబలి అందించే ఏర్పాటు చేసిన మల్లేష్ యాదవ్ ని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో అంబటి బాలేష్ గౌడ్,సుభాష్ రెడ్డి, దూలం వెంకట్ గౌడ్,సుంకు ప్రవీణ్, మచ్చ శ్రీనివాస్,కిరణ్ గౌడ్ తదితరులు ఉన్నారు

గుండెపోటుతో బీఆర్‌ఎస్ నాయకుని సతీమణి మృతి

నవతెలంగాణ-చేర్యాల : బీఆర్‌ఎస్ చేర్యాల పట్టణ నాయకుడు,పద్మ శాలి పట్టణ అధ్యక్షుడు దూడం వెంకటేశం సతీమణి యాదమ్మ సోమవారం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరావు, కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య,పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గోనె హరి, కార్యదర్శి బుర గోని తిరుపతి గౌడ్, మహిళా అధ్యక్షురాలు పచ్చి మడ్ల మానస, మార్కెట్ డైరెక్టర్ జిల్లా రాజేశం, నాయకులు ఎండి. ఎక్బాల్, నర్ర ఐలయ్య, నాగుల వెంకటేశం, మిట్టపల్లి నర్సిరెడ్డి, చాట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలోని కేశ నాయక్ తండాల గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని అక్కన్నపేట జెడ్పీటీసీ భూక్య మంగా శ్రీనివాస్, సర్పంచ్ బానోతు రవీందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి బీలునాయక్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబరాజు ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించాలని కోరారు. అలాగే కంటి చూపు మందగించిన వారు సిద్ధిపేటలో ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి చూపు ఆపరేషన్ చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి, సమ్మయ్య, వార్డ్ మెంబర్లు, పంచాయతీ సెక్రెటరీ మహేష్ రెడ్డి, తోపాటు ఏఎన్ఎం భాగ్యలక్ష్మి ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలి

స్థానిక పోలీసులు వినతి పత్రం



నవ తెలంగాణ-దౌల్తాబాద్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఈనెల 28 వ తేదీ నుంచి సమ్మె చేస్తామని స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం విధించిన నాలుగు సంవత్సరాల పర్యవేక్షణ కాలం ముగిసినందున ప్రభుత్వం స్పందించి క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం పట్ల నిరసనగా సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం క్రమబద్ధీకరణ జీవో విడుదల చేసే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరేశ్, యాదగిరి, ప్రవీణ్, మౌనిక పలు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని శాంతి ర్యాలీ

నవతెలంగాణ-సిద్దిపేట

స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని శాంతి ర్యాలీ చేపట్టినట్లు స్పౌజ్ ఫోరం ప్రతినిధులు కృష్ణ, మహేష్, బాలస్వామి, మమత, అనిత అన్నారు. ఉపాధ్యాయ దంపతుల బదిలీలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరుతూ మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి మల్టీపర్పస్ హైస్కూల్ వరకు శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న తమకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు బదిలీలు చేపట్టాలని కోరారు. జీవో 317 అమలులో భాగంగా ఉపాధ్యాయ దంపతులను ఒకే జిల్లాకు కేటాయించాల్సి ఉంది, కొన్ని సాంకేతిక కారణాల వలన 13 జిల్లాల్లో దంపతుల బదిలీలు నిలిచిపోయాయని, 16 నెలల క్రితం నిలిచిపోయిన బదిలీలు నేటికీ పూర్తవలేదన్నారు. దీంతో వందలాది ఉపాధ్యాయ దంపతులు భర్త ఒక జిల్లాలో, భార్య మరో జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారని, మానసికంగా దంపతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 16 నెలలుగా స్పౌజ్ బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, భర్త ఒక జిల్లా, భార్య మరొక జిల్లాలో విధుల్లో ఉండడంతో రెండు కుటుంబాలుగా విడిపోయి బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను హాస్టల్లో, లేకుంటే చెరొకరుగా పంచుకొని కాలం వెళ్లదీస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ వేసవి సెలవుల్లో బదిలీలను చేపట్టాలని కోరారు. సీఎం కేసీఆర్ పలుమార్లు అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించారన్నారు. తమ సమస్యను పరిష్కరించవలసిందిగా గడిచిన 16 నెలలుగా ఉపాధ్యాయ దంపతులు అధికార పార్టీ పెద్దలు, మంత్రుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగం ప్రతినిధులు శ్రీకాంత్, రాజసింహ, ప్రవీణ్, చంద్రశేఖర్, రేఖ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంగా ఉంటే రక్త పరీక్షలు చేయించుకోవాలి

జిల్లా వైద్య అధికారి కాశీనాథ్
ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



నవ తెలంగాణ-సిద్ది పేట

జ్వరం, చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరము, తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరం రావడం, లక్షణాలు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని, మలేరియా నిర్ధారణ అయితే పూర్తి చికిత్స పొందాలని జిల్లా వైద్య శాఖ అధికారి కాశీనాథ్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని నర్సింగ్ కాలేజ్ ఆవరణంలో మలేరియా అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పనికిరాని పాత్రలు, టైర్లు, బకెట్లు తొట్లు మొదలగునవి ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి, నీటి నిల్వలను శుభ్రపరుచుకోవాలని, దోమతెరలను తప్పకుండా వాడాలని సూచించారు. దోమల మందు పిచికారి చేసేందుకు సిబ్బంది వచ్చినప్పుడు వారికి సహకరించాలని, జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని, దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించాలని, వైద్యాధికారిచే చికిత్స పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్, వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులు, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, సునీత, నవీన్, మదన్, కొండయ్య, చక్రధర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజమల్లు ,రవి, కోటేశ్వర్ రావు, బాల రాజేశం ,రాజ్ ,శ్రీనివాస్ రావు ప్రభు, ఆంజనేయులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న దళారులు



మక్కల కొనుగోలులను వెంటనే చేపట్టాలి
దళారులతో కుమ్మక్కైన వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి
బీజేపీ పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆరుగాలం కష్టపడి పండించిన, పంటకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా దళారులు రైతులను తీవ్రంగా నష్టపరుస్తూ మోసం చేస్తున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆరోపించారు. గత 2,3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు, చేతికొచ్చిన పంట నాశనమై, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి, వ్యాపారస్తులకు వత్తాసు పలుకుతూ రైతులను బెదిరించి మరీ మక్కలు కోనుగోలు చేపిస్తున్నారన్నారు. మార్కెట్ లోనే భేరాసారులాడి, మమ్మూళ్ల మత్తులో కార్యదర్శి తూగుతున్నాడని తెలిపారు. గత వారం రోజులుగా రైతులు మక్కలు మార్కెట్ యార్డులోనే పోసి, ఎదురుచూస్తున్న తరుణంలో ఈ వర్షాలకు మక్కలు తడిసి ముద్దయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతవరకు మార్కఫెడ్ సంస్థ కానీ, ప్రభుత్వం కానీ స్పందించకుండా, కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రైతులను మభ్యపెట్టి, తక్కువ ధరకే కోనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు వెంటనే మక్కలు కోనుగోలు చేయాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు .మార్కెట్ కమిటీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట : తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు క్యాంపు కార్యాలయంలో ఓఎస్డీ బాలరాజుకు వినతి పత్రాన్ని సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 175 మోడల్ స్కూల్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న సిబ్బందికి నేటికీ కూడా ఉద్యోగ భద్రత లేదన్నారు. దీనికి తోడు అధిక పని భారం కొనసాగుతుందని, సకాలంలో సిబ్బందికి వేతనాలు రాక, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచకపోవడం మూలంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. కేజీబీవీలలో పనిచేస్తున్న సిబ్బందికి ఇస్తున్న మాదిరిగా జీతాలను మోడల్ స్కూల్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న వారికి కూడా అమలు చేయాలని కోరారు. పనికి తగ్గ వేతనం, వీక్లీ ఆఫ్స్ అమలు చేయాలని, అదేవిధంగా క్రమం తప్పకుండా ప్రతినెల సిబ్బంది బ్యాంకు ఖాతాల్లోకి జీతాన్ని జమ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు విజయశ్రీ, వివిధ మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బంది బాలు బాయి, స్వాతి, తనుజ, రేణుక, సుజాత, పద్మ కళ్యాణి, రజిని, కాశీ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ స్వాములకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలో కల్వకుంట్ల వంశీధరావు ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు పాలు, పండ్ల భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించామని కె ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు జవన రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మార్కండేయ గుడి వద్ద 25 నుంచి హనుమాన్ జయంతి వరకు నిత్యం పాలు , పండ్ల భిక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది అశోక్, జవన శ్రీనివాస్, బాలగోని గౌరీ శంకర్, కొండల్వాడి సతీష్, రేగుళ్ల శ్రవణ్, శరత్, తదితరులు పాల్గొన్నారు.



గోదాములు మిల్లర్లకు.. సీసీ నేల రైతులకు

- ఏఎంసీ అధికారుల తీరుపై సీపీఐ నాయకుల అగ్రహం
- మిల్లర్లకు కేటాయించిన గోదాములను వేంటనే ఖాళీ చేయాలి
- తడిసిన ధాన్యాన్ని అంక్షలేకుండా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ అధికారులు గోదాములను మిల్లర్లకు కేటాయించడంతో సీసీ నేలపై రైతులు ధాన్యాన్ని ఆరబోసుకుంటున్నారని మిల్లర్లకు కేటాయించిన గోదాములను అధికారులు వేంటనే ఖాళీ చేయించాలని సీపీఐ నాయకులు అగ్రహ వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్ యందు ఏర్పాటు చేసిన వరిధాన్యాన్ని మండల సీపీఐ నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్ మాట్లాడారు. గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రంలోని వరిధాన్యం తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. గోదాములను మార్కెట్ యార్డ్ అధికారులు ప్రయివేట్ మిల్లర్లకు కేటాయించడం వల్ల రైతులు తమ పంట దిగుబడుల ఆరబోతకు మార్కెట్ యార్డ్ యందు సీసీ నేలనే దిక్కుగా మారిందని పై అధికారులకు విజ్ఞప్తి చేయగా విచారణ చేపట్టి చర్యలు చేపడుతామని తెలిపారన్నారు. తడిసిన వరిధాన్యాన్ని ఎలాంటి అంక్షలేకుండా కొనుగోలు చేసి పంట నష్టపోయిన ర్యైతులను ప్రభుత్వం అదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ నాయకులు ధర్మారెడ్డి, పర్శరాములు, మహేశ్, నరేశ్, చరణ్, రైతులు పాల్గొన్నారు.

గోదాములో యేడాదిగా మగ్గుతున్న మిల్లర్ల ధాన్యం

మార్కెట్ యార్డ్ యందు గోదాముల్లో ధాన్యం నిల్వలు చేసుకోవడానికి అనుమతులిస్తేనే వరిధాన్యం తరలించుకుంటామని ప్రయివేట్ మిల్లర్ హుకుం జారీ చేయడంతో అధికారులు అనుమతులిచ్చారు. ఇదే అదునుగా భావించిన మిల్లర్లు తమ ధాన్యం నిల్వలను ఏఎంసీ గోదాములో గత యేడాదిగా మగ్గిస్తున్నారు. దీంతో రైతులు కేంద్రానికి తీసుకువచ్చిన వరిధాన్యాన్ని నిల్వ చేయడానికి స్థలభావం సమస్య తలెత్తుతూ ఆరబోసిన వరిధాన్యం వర్షానికి కొట్టుకుపోతుంది. మార్కెట్ యార్డ్ అధికారి వెంకట్‌ను వివరణ కోరగా నోటీసులు అందజేసిన ప్రయివేట్ మిల్లర్ యాజమాని తీసుకోవడం లేదు. నిల్వ చేసిన ధాన్యాన్ని తరలించడం లేదని తెలిపారు. అధికారుల అదేశాలను బేఖాతారు చేస్తూ రైతులను ఇబ్బందులను గురిచేస్తున్న ప్రయివేట్ మిల్లర్లపై జిల్లా అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతులు ధైర్యంగా ఉండాలి



- పంట నష్టపోయిన రైతుతోపాటు కౌవులు రైతులను ఆదుకుంటాం
- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

అకాల వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లిస్తుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మర్మముల సలాక్ పూర్, ధర్మారం, మద్దూరు, గాగిల్లాపూర్, నర్సాయపల్లి గ్రామాలలో నష్టపోయిన పంటలను మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డితో కలిసి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వడగండ్లకు వర్షాలతో పంట నష్టపోయిన రైతులు అధైర్య పడద్దన్నారు. రైతు ప్రభుత్వం కాబట్టి సీఎం కేసీఆర్ పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రతి కౌలు రైతులను ఆదుకుంటాడని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం ఇవ్వడం లేదని ఆ నిధులను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ తీసుకురావాలని ఆయన కోరారు రైతుల కోసం ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కారుస్తున్నారని వారిని ఏ రైతు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు సైతం సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. పంట నష్టపోయిన ప్రతి ఒక్కరి పేర్లు పార్టీలకు అతీతంగా రాసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డిఐఓ శివప్రసాద్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి సర్పంచులు సుందరగిరి స్రవంతి పరిశ్రమ గౌడ్ ఊట్ల రవీందర్ రెడ్డి కంఠరెడ్డి జనార్ధన్ రెడ్డి బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి బద్దిపడగ లలితా కృష్ణారెడ్డి నాంపల్లి సవిత చంద్రశేఖర్ తహసిల్దార్ భూపతి, ఏడిఏ రాధిక ఏవో రామకృష్ణ ఏ ఈ ఓ రాకేష్ జూనియర్ అసిస్టెంట్ సందీప్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఊరురా...బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు










నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో బీఆర్ఎస్ జెండాలను గ్రామ కమిటీ అధ్యక్షులు ఏగర వేశారు. మర్కుక్‌లో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు తడిసిన అజయ్ రెడ్డి, గంగాపూర్-యుసుఫ్ ఖాన్ పల్లిలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు జంపల్లి శ్రీనివాస్ యాదవ్,చేబర్తి లో గ్యారా మల్లేశం, అధ్వర్యంలో జెండాను ఎగరవేసి,కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి,రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు ఎర్రబాగు ఆశోక్,అచ్చంగారి భాస్కర్, గడ్డం ప్రసాద్,అప్పాల ప్రవీణ్,ఉపసర్పంచ్ స్వామి, రైతు బంధు గ్రామాధ్యక్షులు జాలని బాలనర్సయ్య, ఆత్మకమిటి డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గణేష్,మొర్సు శ్రీనివాస్ రెడ్డి, యవగారి సంతోష్ రెడ్డి, సాయిని మహేష్, పర్శురాం, తదితరులున్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండా మంగళవారం ఆవిష్కరించారు. తదనంతరం గజ్వేల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో నాయకులను కార్యకర్తలను తయారు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా చూడాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేసినప్పుడే పార్టీ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ-బెజ్జంకి

మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ జెండా పండుగను బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఉత్సహంగా జరిపారు.మండలంలోని అయా గ్రామాలతో పాటు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు జెండా ఎగురవేశారు.స్థానిక ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు దేశానికి ప్రధానమంత్రి కావాలని బీఆర్ఎస్ నంగునూరు మండలం పార్టీ అధ్యక్షులు ఆనగోని లింగంగా గౌడ్ అన్నారు. మంగళవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. నంగునూరు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో గ్రామ శాఖ అధ్యక్షుడు వుల్లి మల్లయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిద్ధిపేటలో నిర్వించే ప్లీనరీకీ నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో నుంచి తరలివెళ్లారు. ఈ కార్యక్రమాల్లో మహిళా అధ్యక్షురాలు పద్మ, ఎంపీపీ, మాజీ ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచులు, ఎంపీటీసీలు, సోసైటి చైర్మన్, రైతు బంధు సమితి అధ్యక్షులు, మార్కెట్ కమిటీ, సోసైటి డైరెక్టర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మిరు దొడ్డి

పార్టీకి కార్యకర్తలు పునాది లాంటివారు ప్రతి గ్రామంలో కార్యకర్తలు తప్పనిసరిగా సైనికుల పని చేయాలని ఎంపీపీ గజ్జల సాయిలు జెడ్పిటిసి లక్ష్మీ లింగం ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచార్యులు అన్నారు. మండలంలోని లింగుపల్లి మిరుదొడ్డి మల్లుపల్లి చెప్యాలా కాజీపూర్ అల్వాలతోపాటు పలు గ్రామాల్లో టీఆర్ఎస్ జెండాను ఎగరవేసి టిఆర్ఎస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం దుబ్బాకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి భారీగా కార్యకర్త తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు ప్రజల సమస్యల కోసం పనిచేస్తానని అన్నారు. ఈ వివిధ గ్రామాల వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, సర్పంచులు బాల నరసింహులు, రాములు, మమత మధు, కిష్టయ్య టిఆర్ఎస్ జిల్లా మహేందర్ రెడ్డి, బాబు రెడ్డి కో ఆప్షన్ సభ్యులు హైమద్, నాయకులతో పాటు ఆయా గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు చేరాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు చేరాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే సాధ్యమని డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య బీఆర్ఎస్ జిల్లా నాయకులు దుర్గారెడ్డిలు అన్నారు. మిరుదొడ్డి , అక్బర్ పేట బొంపల్లి మండలం లోని అన్ని గ్రామాల్లో నేడు దుబ్బాకలో జరగనున్న ప్లీనరీ సమావేశాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలవడం జరుగుతుందన్నారు. దుబ్బాకలో జరిగే నియోజకవర్గస్థాయి ప్లీనరీ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రి హరీష్ రావు పాల్గొనన్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దుబ్బాకలో టిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దుర్గా రెడ్డి, బాగులు, శ్రీనివాస్, మైసయ్య, ఎల్లారెడ్డి కనకయ్య పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్, వంగరామయ్యపల్లి, మహమ్మదాపూర్, నాగారం, మడత, రాములపల్లి, పందిళ్ళ, పొట్లపల్లి, కుచనపల్లి, మాలపల్లితోపాటు పలు గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆ గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో....


మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న 15వ వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని పలు వార్డులలో కౌన్సిలర్లు పార్టీ జెండాలను కౌన్సిలర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోజు రమాదేవి రవీందర్, బొల్లి శ్రీనివాస్ , పేరుక భాగ్యరెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం రాయపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గులాబీ జెండావిష్కరణ చేసి దుబ్బాక నియోజకవర్గం స్థాయి ప్లీనరీ సమావేశానికి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. రాయపోల్ మండల కేంద్రంలో గ్రామ అధ్యక్షులు స్వామి పార్టీ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం దుబ్బాక సమావేశానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ జాతీయస్థాయిలో నాయకత్వం వహించడానికి చురుకుగా పావులు కదుపుతుందని, ఇప్పటికే పలు రాష్ట్రాలలోని నాయకులు కేసీఆర్ నాయకత్వంలో పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశవ్యాప్తంగా విస్తరించాలని భారతదేశం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, జనార్ధన్ రెడ్డి, కల్లూరి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, సత్తయ్య, మురళి, అర్జున్, రాజు గౌడ్, స్వామి, సందీప్ రెడ్డి, సాయిలు, శ్రీనివాస్, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో సీఎం కేసీఆర్ విఫలం

మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని గాగిలాపూర్ మద్దూరు ధర్మారం గ్రామాలలో వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నెల 21న కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన పంటలను సీఎం కేసీఆర్ పరిశీలించి తక్షణమే అన్నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి నెల రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు ఆ రైతులకు పంట నష్టపరిహారం అందించలేదన్నారు మద్దూరు మండలంలో సోమవారం కురిసిన వడగండ్ల వానతో ఎనిమిది గ్రామాలలో వరి, మొక్కజొన్న, మామిడి తోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయని వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే వంట నష్టాన్ని సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేసుకుంటున్నారు తప్ప రైతుల కోసం పంట ఇన్సూరెన్స్ కట్టించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. రైతులు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టిన వారికి అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఇన్సూరెన్స్ కంపెనీలు నష్టపరిహారం చెల్లించకుండా మోసం చేస్తున్నాయన్నారు ప్రభుత్వం ఇప్పటివరకు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేదని ఆయన అన్నారు. పంటలు నష్టపోయిన రైతులను కౌవులు రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించే ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ శివప్రసాద్, ఏ డి ఏ రాధిక , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చేట్కూరి కమలాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ మేక మల్లేశం, నాయకులు ఇట్ట మైన కనక చంద్రం, కొలుపుల యాదగిరి పొల్లూరి రాజు, ఏవో రామకృష్ణ, ఏఈఓ రాకేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం

ముగిసిన రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు




నవతెలంగాణ-మర్కుక్

సిద్ది పేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలోని రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులు ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం స్వామి వారి కల్యాణం, సోమవారం సాయంత్రం ఎండ్ల బండ్ల ఊరేగింపు అంత్యంత ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం రథోత్సవ కార్యక్రమానికి ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు హాజరైన ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి రంగనాయక స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తుప్ప బిక్షపతి, మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసి చైతన్య శంకర్ రెడ్డి, గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్, ఉప సర్పంచ్ భారతమ్మ, ఆలయ చైర్మన్ తుప్పతి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, మొర్సు కరుణాకర్ రెడ్డి, సాయిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గీతా రాంరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, కొండపోశమ్మ ఆలయ డైరెక్టర్ మాదవరెడ్డి,వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ చారి, మాజీ సర్పంచులు బబ్బూరి మల్లేశం గౌడ్, కర్రోల్ల నర్సింలు, జి.గోపాల్ రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుర్వీ బాలనర్సయ్య గౌడ్, వెంకట్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, సంజీవరెడ్డి, సాయిరెడ్డి, బాపురెడ్డి, కిషోర్ రెడ్డి, ఆకుల అనిల్, పుట్ట ఆంజనేయులు,పుట్ట రవి,పాపోల్ల రాజు,నవీన్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రంగనాయక స్వామి భక్తులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులున్నారు.